జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 172 | హైదరాబాద్, ఏప్రిల్ 10 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# రాష్ట్రానికి మరో టెక్స్ టైల్ పరిశ్రమ

హైదరాబాద్,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో మరో ప్రముఖ టెక్స్ టైల్ కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. భారతదేశంలో రెడీమేడ్ వస్త్రాల తయారీలో ప్రముఖ పరిశ్రమగా పేరుగాంచిన గోకల్ దాస్ కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఈ రోజు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రగతిభవన్‌లో టెక్స్ టైల్ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో పరిశ్రమలు, ఐటీ శాఖ ఉన్నతాధికారులతో గోకల్ దాస్ కంపెనీ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో.. ఇప్పటికే సిరిసిల్లలో తెలంగాణ ప్రభుత్వం సుమారు 65 ఎకరాల్లో పెద్దూరు గ్రామ పరిధిలో ఏర్పాటు చేయనున్న అప్పారెల్ పార్కులో ఈ కంపెనీ తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇప్పటికే ఈ పార్కు కు సంబంధించిన మౌలిక వసతుల కల్పన పూర్తయింది. ఈ పార్కు పూర్తయిన తర్వాత సిరిసిల్ల కేంద్రంగా పవర్ లూమ్ పరిశ్రమతో పాటు స్థూలంగా టెక్స్ టైల్, అప్పారెల్ పరిశ్రమ అభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి కార్యాచరణతో ముందుకు పోతున్న తెలంగాణ ప్రభుత్వం ఈ రోజు విజయవంతంగా ఈ పార్కుకు ప్రముఖ అప్పారెల్ కంపెనీని తీసుకురాగలిగింది.



తెలంగాణ రాష్ట్రానికి మరో టెక్స్ టైల్ పరిశ్రమ
1100 మందికి ఉద్యోగ అవకాశాలు
ఇవాళ గోకల్ దాస్ ఇమేజెస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సుమిర్ హిందూజా మంత్రి కేటీఆర్‌ను కలిసి తమ పెట్టుబడి కార్యాచరణను వివరించారు. తమ కంపెనీ కార్యకలాపాల ద్వారా నేరుగా సుమారు 1100 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఇందులో మహిళలకు 75 శాతం ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ మేరకు సిరిసిల్ల చుట్టుపక్కల గ్రామాల పరిధిలో ఉన్న మహిళలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వంతో కలిసి చేపడతామని తెలిపారు. తమ కంపెనీ 4 నాలుగు దశాబ్దాలకు పైగా అప్పారెల్ రంగంలో ఉన్నదని, ముఖ్యంగా రెడీమేడ్ వస్త్రాల తయారీలో విస్తృతమైన శ్రేణిలో తమ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయని తెలిపారు.

(మిగతా 2లో...)



## ప్రైవేట్ టీచర్లకు సాయం అందించే బాధ్యత కలెక్టర్లదే:సబితారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, సిబ్బందికి ఒక్కొక్కరికి నెలకు రూ. 2000 ల ఆర్థిక సహాయం, 25 కిలోల రేషన్ బియ్యం పంపిణీ విషయం పై రాష్ట్ర విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖా మంత్రి గంగుల కమలాకర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు డా. రాజీవ్ శర్మ, శుక్రవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో అర్హులైన వారందరికి ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ అందేలా చూడాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మానవీయ కోణంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

(మిగతా 2లో...)

# సిద్దిపేటలో నూతన మోడల్ బస్టాండ్‌కు శంకుస్థాపన



సిద్ధిపేట,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: పెరిగిన రద్దీ, అవసరాల దృష్ట్యా సిద్దిపేటలో నూతన మోడల్ బస్టాండ్ నిర్మించబోతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సిద్ధిపేటలో రూ. 6 కోట్ల రూపాయల వ్యయంతో బస్ స్టేషన్ పునర్నిర్మాణ పనులకు, అనంతరం ఎక్స్ ప్రెస్ బస్టాండు రోడ్డు పునరుద్ధరణ- రోడ్డు విస్తరణ పనులకు శుక్రవారం ఉదయం జిల్లా జెడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీ హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ హరీశ్ రావు మాట్లాడుతూ.. 45 సంవత్సరాల క్రితం అప్పటి రవాణా శాఖ మంత్రి చొక్కరావు పాత బస్ స్టేషన్ ను ప్రారంభించారని గుర్తు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ సిద్దిపేట జనాభా 10 రెట్లు పెరిగిందన్నారు. పెరిగిన జనాభాకు తగ్గట్టు బస్టాండ్‌లో సౌకర్యాలు లేవు అని తెలిపారు. ప్రతిరోజు సుమారు 22 నుంచి 25 వేల మంది ప్రయాణీకులు, పరిసర ప్రాంతాలలో ప్రజలు ఈ బస్ స్టేషన్ కు వచ్చి వెళ్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకుని రూ. 6 కోట్లతో నూతన బస్ స్టేషన్‌కు ఇవాళ శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. నూతన బస్టాండ్‌లో అన్నీ రకాల అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ., మూడు అంతస్తులతో నిర్మాణం చేపడుతామన్నారు. దాదాపు 15 వేల పైచిలుకు విద్యార్థులు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా రూపకల్పన చేసినట్లు మంత్రి చెప్పారు. గతంలో సీఎం కేసీఆర్ సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టణంలో ఎక్స్ ప్రెస్ బస్టాండ్ నిర్మించారని గుర్తు చేశారు. అప్పట్నుంచి ఇప్పటివరకు దాదాపు దశాబ్దాలుగా పట్టణ రద్దీ పెరిగింది. దీంతో ఎక్స్ ప్రెస్ బస్టాండ్ వెనుక ఉన్న కాలనీలకు ట్రాఫిక్ పెరిగిన దృష్ట్యా రూ. 12 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ-వైడింగ్ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజాప్రయోజనార్థం ఎక్స్ ప్రెస్ బస్టాండు హరిప్రియ నగర్, శ్రీనగర్ కాలనీ, ఆర్డీఓ క్యాంపు కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం వచ్చిపోయే దారిలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశగా ఆర్టీసీ నుంచి తీసుకున్న భూ సేకరణకై రూ. 84 లక్షలు రూపాయలు చెల్లింపులు చెల్లించామని చెప్పారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణాలు చేపడుతామని మంత్రి చెప్పారు. నూతన బస్టాండు నిర్మిస్తున్న దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడేలా, ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా ఒక పార్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.

(మిగతా 2లో...)

# రాజకీయ పార్టీ పెట్టబోతున్నా: వైఎస్ షర్మిల ప్రకటన

ఖమ్మం,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయ పార్టీని పెట్టబోతున్నా అని వైఎస్ షర్మిల ఖమ్మం సంకల్ప సభ వేదికగా ప్రకటించారు. వైఎస్సార్ మొదలుపెట్టిన పాదయాత్ర రోజున కొత్త సంకల్పం తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ నేలతో ఉన్న అనుబంధంతో వచ్చానని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి పాలన స్వర్ణయుగం అని తెలిపారు. ప్రశ్నించడానికి.. నిలదీయడానికి పార్టీ పెడుతున్నా అని తెలిపారు. రాజన్న రాజ్యం అందించడానికే కొత్త పార్టీ అని పేర్కొన్నారు. ఉద్యమాల గుమ్మం ఖమ్మం అని ప్రసంగం మొదలుపెట్టారు. ఖమ్మం పెవిలియన్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన సంకల్ప సభలో తన తల్లి వైఎస్ విజయమ్మతో కలిసి షర్మిల పాల్గొన్నారు. అంతకుముందు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్



విజయమ్మ ప్రసంగం అనంతరం షర్మిల మాట్లాడారు. పల్లె పల్లె నుంచి వచ్చిన ప్రతి వైఎస్ఆర్ అభిమానికి నమస్కరిస్తున్నా అని తెలిపారు. రాజన్న బాటలో నడిచేందుకు నేను తొలి అడుగు రాజకీయాల్లో వేస్తున్నట్లు చెప్పారు. రాజన్న సంక్షేమ పాలన తిరిగి రావాలని సంకల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్ల కిందట ఏప్రిల్ 9వ తేదీన చేవెళ్ల నుంచి వైఎస్సార్ ప్రజాప్రస్థానం పేరిట పాదయాత్ర ప్రారంభించిన రోజునే పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు. ప్రశ్నించడానికే పార్టీ అవసరమని వివరించారు. పాలకవర్గాన్ని నిలదీయడానికి పార్టీ అని పార్టీ ఏర్పాటుకు కారణాలను షర్మిల వివరించారు. ప్రతి రైతు రాజు కావాలని కోరుకున్న నాయకుడు వైఎస్ఆర్ అని షర్మిల తెలిపారు. ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన చేసింది వైఎస్ఆరేనని గుర్తుచేశారు. కోటి ఎకరాలకు నీరు ఇవ్వాలని జలయజ్ఞానికి వైఎస్ఆర్ శ్రీకారం చుట్టారని, వ్యవసాయాన్ని పండగ చేయాలని వైఎస్ఆర్ కోరుకున్నారని గుర్తుచేశారు. మహిళలు లక్షాధికారులు కావాలని వైఎస్ఆర్ కలలు కన్నారు అని షర్మిల తెలిపారు.



## టీఆర్ఎస్ అధికార మదంతో దుష్టపాలన చేస్తోంది:ఉత్తమ్

హైదరాబాద్,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: టీఆర్ఎస్ ప్రభుత్వంపై టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికార మదంతో దుష్టపాలన చేస్తోందని దుయ్యబట్టారు. మంత్రి మల్లారెడ్డి లంచాలు వసూల్ చేసే పనిలో పడ్డారని, లంచం డిమాండ్ చేస్తూ అడ్డంగా దొరికిపోయారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌కు అందులో ఏమైనా వాటాలు వస్తున్నాయా? అని ఉత్తమ్ ప్రశ్నించారు. ఈ అంశాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించారు. డ్రగ్స్ కేసులో ఉన్న ఎమ్మెల్యేలను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, టీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపించారు. సీఎం జగన్‌తో కుమ్మక్కయ్యాడు కాబట్టే కేసీఆర్.. సంగమేశ్వరపై నోరు మెదపడం లేదని ఉత్తమ్‌కుమార్ దుయ్యబట్టారు.









## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాజీ కార్పొరేటర్

మేడిపల్లి, ఏప్రిల్9 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామాంతపూర్ డివిజన్ వాసులకు సీఎం సహాయనిధి చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుబాష్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వరావు చేతుల మీదుగా నాగేందర్ కు 60 వేలు,అనిల్ కుమార్60 వేలు, రామేశ్వరికి 14 వేలు, సంపూర్ణకి 36వేలు, నాగేందర్ కు 44వేల చెక్కులను అందజేశారు.

## రాష్ట్రానికి మరో టెక్స్ టైల్ పరిశ్రమ

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ ప్రభుత్వ పెట్టుబడి స్నేహపూర్వక పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి బ్రాండ్లకు తమ కంపెనీ వస్త్రాలను సరఫరా చేస్తుందని ప్రస్తుతం సిరిసిల్లలో ప్రారంభించబోయే ఫ్యాక్టరీ నుంచి అమెరికా, యూరప్ లోని ప్రముఖ బ్రాండ్ లకు దుస్తులను అందిస్తామన్నారు.

మంత్రి కేటీఆర్ హర్షం

గోకల్ దాస్ కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు రావడం పట్ల తెలంగాణ టెక్స్ టైల్ శాఖ మంత్రి కే తారకరామారావు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే టెక్స్ టైల్ రంగాన్ని తెలంగాణ ప్రభుత్వం తన ప్రాధాన్యత రంగాల్లో ఒకటిగా ఉంచి అనేక కార్యక్రమాలను చేపడుతోందని, రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు శిక్షణ కార్యక్రమాలను సైతం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో టెక్స్ టైల్ పరిశ్రమలో ఇప్పటిదాకా ప్రధానంగా వస్త్రాల తయారీ ఉందని ఈరోజు ఈ కంపెనీ కార్యకలాపాల ద్వారా రెడీ టు వేర్/ రెడీమేడ్ గార్మెంట్స్ పరిశ్రమ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. ఈ పరిశ్రమ తన కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత మరిన్ని అప్పారెల్ కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలు ప్రారంభిస్తాయన్న ఆశాభావాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు. గోకల్ దాస్ కంపెనీని సిరిసిల్ల కు ఆహ్వానించిన మంత్రి కేటీఆర్, కంపెనీ కార్యకలాపాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

ప్రగతి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టెక్స్ టైల్ శాఖ కార్యదర్శి శ్రీమతి శైలజా రామయ్యర్ మరియు టిఎస్ఐఐసి ఎండి వెంకట నరసింహా రెడ్డి మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో నూతన మోడల్ బస్టాండ్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా రవాణా వ్యవస్థ, సీఎస్ఆర్ నిధులు-దాతల సహకారంతో బస్టాండు, ఎక్స్ ప్రెస్ బస్టాండు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. నలుదిక్కులా పట్టణం పెరుగుతున్న దృష్ట్యా రాబోయే రోజుల్లో పట్టణంలో సిటీ బస్సులు ప్రవేశ పెట్టాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.

కేంద్రంపై హరీష్ రావు ఫైర్

కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి-ముబ్బడిగా ధరలు పెంచిందని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి ఆర్టీసీ మరింత నష్టాల్లోకి పోతున్నదని వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి బడ్జెట్ లో ఆర్టీసీకి 3 వేల కోట్లు నిధులు కేటాయించామని తెలుపుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్, ఆర్టీసీ ఛీఫ్ అడ్వైజరు రాంబాబు, డీఎం రాంమోహన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లకు సాయం అందించే బాధ్యత కలెక్టర్లదే:సబితారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని అర్హులైన ఉపాధ్యాయులను, సిబ్బందిని గుర్తించాలని ఆమె కోరారు. విద్యాశాఖ రూపొందించిన వివరాలను ఈ నెల 10 వతేది నుండి 15 వ తేది మధ్య సంబంధిత జిల్లాలకు అందజేయనుందని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 16 నుండి 19 వ తేది లోపల ఆ వివరాల పరిశీలన, గుర్తింపు జరుగుతుందని, 20 నుండి 24 వ తేదిల మధ్య వారి బ్యాంక్ అకౌంట్లలో ఆర్థిక సహాయం జమకానుందని ఆమె తెలిపారు. అదే విధంగా రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ కూడా జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యేవరకు ఈ పథకం అమలు జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో బి.సి సంక్షేమం, మరియు పౌర సరఫరాల శాఖామంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే ఆయా మండల కేంద్రాలలో బియ్యం నిల్వలు సిద్ధంగా ఉంచామని, వాటిని పంపిణీకి వాడుకోవాల్సిందిగా కలెక్టర్లకు సూచించారు. ఈ పథకంలో అర్హులైన వారందరికి పంపిణీ జరగేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు డా. రాజీవ్ శర్మ మాట్లాడుతూ సంబంధిత ఫ్రంట్ లైన్ వర్కర్లకు వ్యాక్సినేషన్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.

# 45సం.లు నిండిన ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ అందేలా చర్యలు



### రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ సందీప్ కుమార్ సుల్తానియా

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: 45సం౹౹ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి కొవిడ్ వ్యాక్సిన్ అందేలా సంబంధిత శాఖల అధికారులతో తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పరిషత్, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ మాట్లాడుతూ కొవిడ్-19 వ్యాక్సినేషన్ 45 సం?లు నిండి ప్రతి ఒక్కరు తీసుకునే విధంగా ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పించాలని కోరారు. ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు టీకా మహోత్సవ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, దీనిలో భాగంగా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్రంలో సెకండ్ వేవ్ కరోనా విజృంభిస్తుందని, ఈ సమయంలో అందరం కలిసికట్టుగా ఎదుర్కొనేలా ఎక్కువగా వ్యాక్సిన్ పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మాస్క్ ధరింపు, సామాజిక దూరం శుభ్రత పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వైరస్ వ్యాప్తి నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాలకు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 34 శాతం మంది మాత్రమే వ్యాక్సిన్ తీసుకోవడం జరిగిందని అన్నారు. మిగతా వారు వ్యాక్సిన్ తీసుకునేలా అందరి సమన్వయంతో పని చేయాలని, మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్ అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారుల జాబితా తయారు చేసి వారందరి సమన్వయంతో వచ్చే నాలుగు రోజులు ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ 45 సం?లు నిండిన ప్రతి ఒక్కరికి కొవిడ్ వ్యాక్సిన్ అందేలా జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జెడ్.పి.టి.సి.లు మండల స్థాయిలో మండల పరిషత్ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, ఎం.పి.టి.సి.లు, సర్పంచ్లు, సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి, మండల పరిషత్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు ధాన్యం తీసుకురావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మంచిర్యాల, ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరిధాన్యం తీసుకురావడానికి ముందే తేమ శాతం, తప్ప, తాలు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు తీసుకువచ్చే విధంగా రైతుల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్ లో రానున్న యాసంగి ధాన్యం కొనుగోలుపై జిల్లా వ్యవసాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి, డి.సి.ఎం.ఎస్., సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడానికి ముందే తేమ శాతం, తాలు లేకుండా చూసుకోవడంతో పాటు ప్రభుత్వ నిబంధనలపై గ్రామాల్లోనే రైతులకు అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుకోవడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు కలిసికట్టుగా యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని, ఈ విషయమై 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, డి.సి.ఎం.ఎస్. మేనేజర్ భోజన్న, డి.పి.ఎం. వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంక్ రిఫ్రిజిరేటర్ల ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 9, ప్రజాపాలన :జిల్లా కేంద్రోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో 10 లక్షల 14 వేల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో కొనుగోలు చేసిన బ్లడ్ బ్యాంక్ రిఫ్రిజిరేట్లను ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి తెలిపారు. శుక్రవారం ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని, రక్తంను అందుబాటులో ఉంచేందుకు నిల్వ చేసే విధంగా రక్తనిధి కేంద్రంలో బ్లడ్ స్టోరేజ్ క్యాబినెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో డీప్ ఫ్రీజర్-40, బ్లడ్ బ్యాంక్ రిఫ్రిజిరేటర్లు బి.ఆర్.360, బి.ఆర్.160 బ్లడ్ స్టోరేజ్ క్యాబినెట్స్ ఉన్నాయని, రక్త నిల్వలు కొరత లేకుండా కొవిడ్ నిబంధనలు పాటిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా౹౹ అరవింద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. అనిల్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేందర్ రక్త నిధి వైద్యురాలు డా౹౹ చంద్రకళ, డా౹౹ సయ్యద్ అజీమొద్దీన్, కమిటీ సభ్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్9 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ క్రాంతి కాలనీ రోడ్ నెంబర్ 2 నుండి అరవింద నగర్ వరకు రూ.1,30,00,000(ఒక కోటి ముప్పయి లక్షల రూపాయలు) తో నిర్మించనున నూతన బీటీ రోడ్ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరై స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్, కార్పొరేటర్లు చీరాల నరసింహ, సుమన్ భూక్య, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, టీఆర్ఎస్ సినియర్ నాయకులు శేఖర్ రెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్, బందారం శ్రీధర్ గౌడ్ , కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి ప్రజాప్రతినిధులకు కోవిడ్ టీకా

మధిర ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎంపిటిసి లకు, సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు, అదేవిధంగా మండల పరిషత్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ లకు సిబ్బందికి స్వీపర్లకు కరోనా టీకా వేస్తున్నట్లు ఎంపీపీ మెండెం లలిత తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మధిర సివిల్ ఆస్పత్రిలో టీకా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి వైద్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి ఆర్థిక సహాయం

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




మంచిర్యాల,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయల ఆర్థిక సహాయం, 25 కిలోల రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు డా౹౹ రాజీవ్ శర్మ, విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రా రామచంద్రన్, ముఖ్య కార్యదర్శులు రామకృష్ణారావు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, కార్యదర్శులు ఎస్.ఎ.ఎం. రిజ్వీ, సందీప్ కుమార్ సుల్తానియా, రాహుల్ బొజ్జ, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకొని అర్హులైన ఉపాధ్యాయులు, సిబ్బందిని గుర్తించాలని, విద్యాశాఖ రూపొందించిన వివరాలను ఈ నెల 10 నుండి 15వ తేదీ మధ్య సంబంధిత జిల్లాలకు అందజేయనుందని తెలిపారు. ఈ నెల 16 నుండి 19వ తేదీ లోపల వివరాల పరిశీలన, గుర్తింపు జరుగుతుందని నుండి 24వ తేదీల మధ్య వారి బ్యాంక్ ఖాతాలలో ఆర్థిక సహాయం జమ చేయడంతో పాటు రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు బియ్యం పంపిణీ కూడా జరుగుతుందని, అర్హత గల ఉపాధ్యాయులు, సిబ్బంది తమ బ్యాంక్ ఖాతా జత చేస్తూ జిల్లా కలెక్టర్లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పంపిణీ చేసేందుకు గాను ఇప్పటికే ఆయా మండల కేంద్రాలలో బియ్యం నిల్వలు సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు. వాటిని పంపిణీ చేసి వినియోగించాలని, ఈ పథకంలో అర్హులైన వారందరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు డా౹౹ రాజీవ్ శర్మ మాట్లాడుతూ సంబంధిత ఫ్రంట్ లైన్ వర్కర్లకు కొవిడ్ వ్యాక్సినేషన్ జరిగే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు ఆర్థిక సహాయం, రేషన్ బియ్యం పంపిణీలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి మాట్లాడుతూ జిల్లాలో కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత గల ఉపాధ్యాయులు, సిబ్బందికి ఆర్థిక సహాయంతో పాటు రేషన్ బియ్యం అందించే విధంగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్కుమార్, జిల్లా మేనేజర్ గోపాల్, మండల విద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి09 (ప్రజాపాలన, ప్రతినిధి): అంగన్వాడీలకు కొత్త టెక్నాలజీతో కూడిన స్మార్ట్ ఫోన్ లను తక్షణమే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ అన్నారు. శుక్రవారం అంగన్వాడీ వర్కర్స్ టీచర్స్ హెల్పర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ రుక్సానా కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పోషణ్ ట్రాకర్, వికలాంగుల సర్వే పేరుతో యాప్ల డౌన్లోడ్ చేసుకోవాలని, ఇప్పటివరకు రిజిస్టర్ లో వ్రాసిన ఐసిడిఎస్ వివరాలన్నీ ఇప్పుడు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని, వీటితో పాటు వికలాంగులను కూడా గుర్తించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని అంగన్వాడి అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. పనిచేయని పక్షంలో వేతనాలు కట్ చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలకు కొత్త రకమైన టెక్నాలజీతో కూడిన స్మార్ట్ ఫోన్ లను ఇవ్వాలని, నెలకు సరిపడా నెట్వర్క్ బ్యాలెన్స్ డబ్బులు కూడా చెల్లించాలన్నారు. ఆన్లైన్ సర్వే పైన అంగన్వాడీలకు శిక్షణ ఇవ్వాలని, సిగ్నల్స్ లేని ప్రాంతాలను పరిగణలోకి తీసుకొని వాటిని ప్రభుత్వమే పరిష్కారం చూపాలన్నారు. ఆన్లైన్ సర్వే కు, వేతనాలకు, పోషకాహారానికి పెట్టిన లింకును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు వనిత, ఇంద్ర, అంజలి, లక్ష్మి, సువర్ణ, పార్వతి, పుష్ప, మాయ,, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు పూలే, అంబేద్కర్, సందేశ్ యాత్రలు

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి09 (ప్రజాపాలన, ప్రతినిధి): రాజ్యాంగం రిజర్వేషన్ల పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న పూలే, అంబేద్కర్, సందేశ్, యాత్రల కరపత్రాలను జిల్లాలోని రెబ్బెన మండలంలో గల బుద్ధ నగర్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ ఏప్రిల్ నేను మహానీయుల జయంతి ఉత్సవాల మా సంఘ నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 1 నుండి 30 వరకు పూలే, అంబేద్కర్, సందేశ్, యాత్రలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, రాజ్యాంగం రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం పూలే, అంబేద్కర్, ఆలోచనలను యువతీ, యువకులకు, చేర వేసే ప్రయత్నం కెవిపిఎస్ చేస్తుందన్నారు. అన్ని మండల కేంద్రాల నుండి ఏప్రిల్ 12న నీలి దండు కవాత్ కు అధిక సంఖ్యలో పాల్గొనాలని, సామాజిక ప్రజా సంఘాలు యాత్రకు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, బలహీన వర్గాల పై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని, మహానీయుల జయంతులు ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతి బా పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జయంతి లను పల్లె పల్లెకు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఇప్ప ప్రసాద్, బొర్కుటే శ్యామ్ రావు, బాలాజీ, హరి చంద్, పోచయ్య, శివరాం, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాల తొలగింపు



బెల్లంపల్లి మార్చి 9 ప్రజాపాలన ప్రతినిధి :ప్రభుత్వ అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏదో ఒకచోట ప్రభుత్వ భూముల ఆక్రమన ప్రతి ం ో జు జరుగుతూనేవుంది అందులో సెలవు రోజులైన శని, ఆది వారాల్లో ప్రభుత్వ అధికారులు ఎవరు ఉండరని భావించి బూ కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడుతున్నారు. శుక్రవారం నాడు కన్నాల శివారులోని సర్వే నంబర్ 112,118,119, లో సిమెంట్ పోల్స్ పాతి ,చిన్న చిన్న,రేకులషెడ్లు, తడుకలు కట్టి భూ ఆక్రమణలకు పాల్పడగా ఎం ఆర్ ఓ కుమారస్వామి ఆదేశాల మేరకు ఆర్ ఐ పరమేశ్వరి, వి ఆర్ ఓ లు ప్రవీణ్, స్వామిదాస్ ల ఆధ్వర్యంలో సిమెంటు పోల్స్, రేకుల షెడ్లను అక్రమ నిర్మాణాల్ని కూల్చి వేశారు,ఈ సందర్భంగా తహసీల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్ని ఎవరు కబ్జా చేసినా క్షమించేది లేదని అన్నారు.

## హత్యాకేసుగా నమోదు చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి మార్చి 9 ప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల భూపాలపల్లి కే టి కె 6వ గనిలో చ ని పో ం ు ు న శంకరయ్య, నర్సయ్యల మృతి మృతి కాదని స్థానిక అధికారుల అలసత్వం పర్యవేక్షణ లోపంతోనే మృతిచెందారని స్థానిక అధికారుల పై హత్యా నేరం నమోదు చేసి విచారణ జరిపించాలని సింగరేణి గని కార్మిక సంగం కేంద్ర కమిటీ ప్రధానకార్యదర్శి సబ్బని కృష్ణ అన్నారు. శుక్రవారం నాడు బెల్లంపల్లి లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు కార్మికుల రక్షణ ను పట్టించు కోవటం లేదని ఉత్పత్తే లక్ష్యంగా చూస్తున్నారని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం ఇస్తూ కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గిరి వికాసం కు అర్హులైన గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోండి:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి09 (ప్రజాపాలన ప్రతినిధి):జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలవుతున్న గిరి వికాసం పథకం కోసం జిల్లాలోని అర్హులైన గిరిజన ఎస్ టి రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరి వికాసం పథకంలో భాగంగా ఉచిత బోరు బావి తవ్వించి, పంపు మోటార్ బిగించి విద్యుత్ సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఉపాధి హామీ పథకంలో ఉపాధి కార్డు, భూమి పట్టా పాస్ పుస్తకం కలిగి ఉండాలని, ఇద్దరి కంటే ఎక్కువ రైతులు ఉండి ఒకే చోట 10 ఎకరాల భూమి కలిగి ఉండాలని, సంబంధిత పత్రాలతో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఈ నెల 19 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించండి.ఎంల్ఏ దుర్గం చిన్నయ్య






బెల్లంపల్లి మార్చి 9 ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ అవసరాల్లో భాగంగా రైతులు భూములు కోల్పోతే అధికారులు వెంటనే నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బెల్లంపల్లి ఎం ల్ ఏ దుర్గం చిన్నయ్య అన్నారు. శుక్రవారం నాడు నియోజకవర్గంలో ని వేమన పల్లి మండలం గొర్ల పల్లి రైతు వేదిక లో భూములు కోల్పోయిన బాధిత రైతులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతుల భూములు ప్రభుత్వ పనులకు ఏ విధంగా తీసుకున్న వాటికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గొర్ల వాగు బ్రిడ్జి కి ఇరు వైపులా అ ప్రోచ్ రోడ్డు నిర్మాణం లో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇప్పించాలని సమావేశానికి హాజరైన అధికారులని ఆదేశించారూ,నష్ట పరిహారం ఇప్పించే విషయం లో ఏమైన ఇబ్బందులుంటే తనకు తెలిపినట్లైతే పై అధికారులతో మాట్లాడిసమస్యలుపరిష్కరించుతానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డి ఓ శ్యామలాదేవి,వేమనపల్లి ఎం ఆర్ ఓ మధుసూదన్, ఎం పి డి ఓ లక్ష్మినారాయణ,తెరాస నాయకులు కోలి వేణుమాధవ్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భీమన్న, సర్పంచులు, ఎం పి టి సి లు, కార్యకర్తలు. మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మూడు కోట్లు నిధులు ఎక్కడ... కాలనీ వాసులు అందరూ ప్రశ్నించారు..?




బాలాపూర్, ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: కార్పొరేషన్ ఎలక్షన్స్ ముందే మంచినీళ్ల పైపు లైను ఉన్నాయని కాలనీ ప్రెసిడెంట్ కాలనీ వాసులు అందరూ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ వినాయక హిల్స్ రోడ్ నెంబర్ 8 లో డ్రైనేజ్ పనులు కార్పొరేటర్ చేసినట్లయితే, డివిజన్లో సిసి రోడ్లు ఎక్కడ వేశారు చూపిస్తారానీ... స్థానిక కార్పొరేటర్ ను కాలనీ ఇన్చార్జి శిరీష, కాలనీ వాసులు అందరూ అడుగుతున్నారు. నగర పంచాయతీ ఉన్నప్పుడు మంచినీళ్ల పైపు లైన్ వేశారని అన్నారు. 3 కోట్ల రూపాయలు ఎక్కడికి పోయినాయి , మీరు కాలనీలో అభివృద్ధి చేస్తే మేము ఎందుకు డ్రైనేజ్ పనుల కొరకు చందాలు వేసుకొని పనులను మొదలు పెడతామునీ అన్నారు. పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేసుకోవాల్సి వస్తుందినీ ప్రజలు వాపోయారు. డివిజన్ ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కాలనీ ప్రజలును పట్టించుకోని కార్పొరేటర్ ప్రజల్లో కనపడని కార్పొరేటర్ కృష్ణ వాటర్ మీరు గెలవక ముందే అప్పుడే డివిజన్ లో ఉన్న కాలనీకి కృష్ణ వాటర్ వచ్చాయినీ, మీరు అభివృద్ధి చేస్తే మా సొంత డబ్బులతో మేము ఎందుకు చేస్తామని ఆవేదన వ్యక్తపరిచారు. మీ ఇంటికి వచ్చి మిమ్మల్ని ఎన్నిసార్లు మీకు ఈ విషయం గురించి మొరపెట్టుకున్నామని మీకు తెలుసు ..... ప్రజలే గుణపాఠం చెబుతారు అయినా అది మా డివిజన్ ప్రజలందరికీ! తెలుసు. అంటే మీ ఇంటి చుట్టూ తిరుగుతూనే మీరు ప్రజలకు పని చేస్తారా అని ప్రశ్నించారు. మీరు మాకు ఓటు వెయ్యలేదుని మేము పని చేయము అని కాలనీ వాసులతో అన్నారంట,కాలనీ వాసులు అంటున్నారు. కార్పొరేటర్ షాడో కార్పొరేటర్ ఎన్నిసార్లు మా డివిజన్ లో పర్యటించారు. గెలిచిన వారు ప్రజల సమస్యలను తారతమ్యం లేకుండా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తో కలసి ఆర్ అండ్ బి శాఖ మంత్రి ని కలిసిన జడ్పీటీసీ




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 9, ప్రజాపాలన : జన్నారం మండలంలోని పలు సమస్యలు పరిష్కారం కోసం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ స్థానిక ఎమ్మెల్యే రేఖాశాంనాయక్ తో కలసితెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ని హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గంలో రోడ్లు మరియు డబుల్ బేడ్ రుమ్ ఇళ్లను మంజూరు చేయాలని మంత్రి కి వినతిపత్రం అందజేశారు. జన్నారం మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల మంజూరు గురించి మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి నట్లు జడ్పీటీసీ తెలిపారు. ఎమ్మెల్యే చోరవతో మంత్రి సానుకూలంగా స్పందించారని , అభివృద్ధి పనుల కు నిధులు మంజూరు విషయంలో త్వరలోనే తీపి కబురు అందిస్తానని మంత్రి మాట ఇచ్చిన ట్లు ఆయన పేర్కొన్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి:జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా మార్చి09 (ప్రజాపాలన ప్రతినిధి): గ్రామీణ యువత క్రీడలలో రాణించాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆసిఫాబాద్ జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండలములోని బూరుగుడా గ్రామం లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించి మండలానికి మంచి పేరు తేవాలన్నారు. క్రీడలలో మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వేలికి తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని టొర్లమెంట్ ని ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు జడ్పిటిసి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అమ్మద్, రెబ్బెన జడ్పిటిసి సంతోష్, సర్పంచ్ చౌదరి మాధవి, ఎంపీటీసీ గోపాల్, నిర్వాహకులు సతీష్, మహేష్, ఉమేష్,సాయి,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం


శనివారం 10, ఏప్రిల్ 2021

# ఆశల వసంతం, నైరాశ్య శీతవేళ

'అదిఒక వైభవోజ్వల మహాయుగం, వల్లకాటి అధ్వాన్నశకంబీ అది ఒక వివేకం వికసించిన తరం, మూఢత్వం కరడుగట్టిన కాలంబీ అది ఒక విశ్వాసం అతిశయించిన తరుణం, నమ్మశక్యం గాని యుగంబీ అది ఒక వెలుగు వెల్లువెత్తిన ఋతువు, తిమిరం ఆవహించిన సమయంబీ అది ఒక ఆశల వసంతం, నైరాశ్య శీతవేళ'- 19వ శతాబ్ది నడిమి రోజుల బ్రిటన్ గురించి జగత్ప్రసిద్ధ నవలాస్రష్ట చార్లెస్ డికెన్స్ (1812%--%70) రచన 'ఏ టేల్ ఆఫ్ టు సిటీస్' (1850) ఆరంభ వ్యాఖ్యలవి. నాటి బ్రిటన్ వలే నేటి 21వ శతాబ్ది భారత్ తన సొంత డికెన్సియన్ వేడుక, వేదనలలో చిక్కుకున్నట్టుగా కనిపిస్తోంది. కాలంలోకి జారిపోయిన 2020, భవిష్యత్తుపై ఎటువంటి భరోసాకు ఆస్కారం లేని సంవత్సరమయితే, నడుస్తున్న 2021 ఆశా నైరాశ్యాలు ఒకటి విడిచి మరొకటి మన జీవితాలలోకి తెగబడుతున్న సంవత్సరంగా అగుపించడం లేదూ? ఈ ఏడాది తొలినాళ్ళలో ఒక మహా విపత్తు ముగిసిపోనున్నదనే ఆశాభావం మన జీవితాలలో ఒక మహొల్లాసాన్ని విరజిమ్మింది. అయితే ఇప్పుడు 'రెండో' కరోనా అల మనపై విరుచుకుపడి ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా ఆ ఆశాభావం గతించి, ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. కొవిడ్-19 కేసులు మళ్ళీ రోజుకు లక్షకు పైగా పెరిగిపోతున్నాయి. ఇంత కలవర పరిస్థితులలోనూ, చెంతనే ఒక మహమ్మారి తమ కోసం వేచిఉన్నదనే భయానక వాస్తవాన్ని మరచిపోయి నానా వేడుకలు, ముఖ్యంగా ఎన్నికల ప్రచార కోలాహలంలో అసంఖ్యాకులు లీనమైపోయారు! అవును, వేలాది జనులు గుమిగూడే ఎన్నికల సభలలో మాస్క్ ధరించడంపై శ్రద్ధ చూపుతున్నవారు ఎంతోమంది ఉండడం లేదు. హరిద్వార్‌లో సాధువులు, భక్తజనులు మహాకుంభమేళా ఆనందోత్సాహాలలో మునిగిపోయిఉన్నారు. ముంబైలో వార్షిక క్రికెట్ ఉత్సవం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభమవనున్నది. క్రికెట్ అభిమానులు కరోనా మహమ్మారికి జడుస్తారా? కొవిడ్ కష్టకాలంలో విధిగా అనుసరించాల్సిన ప్రవర్తనా నియమావళిని వీరంతా పూర్తిగా విస్మరిస్తున్నారు. ఆ నియమావళిని పాటించేలా సామాన్య పౌరులను పలువిధాల బలవంతం చేస్తున్నారు. మన ఆలోచనలను మళ్ళీ 'లాక్‌డౌన్' భయాలు పునారావహిస్తున్నాయి. మీరు జీవభద్రతా పరిసరాలలో నివసించే వివిఐపి నేత, ఆధ్యాత్మిక గురువు లేదా క్రికెట్ స్టార్ కాని పక్షంలో మీకు నానా యాతనలు తప్పవు మరి. ఒక వివాహవేడుకకు యాభై మందిని మించి ఆహ్వానించకూడదు. అయితే ఒక రాజకీయ ర్యాలీలో లేదా మతపరమైన ఉత్సవంలో వేల మంది పాల్గొంటున్నారు! మహారాష్ట్ర వలే మరే రాష్ట్రమూ ఇంతవరకు కరోనా భారినపడలేదు. దేశంలో నమోదవుతున్న కరోనా కేసులలో సగం ఆ రాష్ట్రంలోనే లెక్క తేలుతున్నాయి. కొవిడ్ ఉపద్రవం సతమతం చేస్తుండగా మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం వెంటిలేటర్ పైకి చేరింది. కూటమి 'బిగ్‌బాస్', ఎన్‌సిపి నాయకుడు శరద్ పవార్ శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు.. కేంద్రమంత్రి అమిత్ షాతో ఒక రహస్యవిందు సమావేశంలో పాల్గొన్నారన్న వార్తలు బయటకు పొక్కిన ఒకటి రెండు రోజులకు పవార్ ఆసుపత్రిలో చేరడం గమనార్హం. బలవంతపు వసూళ్ళు చేయాలని రాష్ట్ర హోం మంత్రి (ఇప్పుడు ఈ మహాశయుడు పదవికి రాజీనామా చేశారు) తనను ఆదేశించినట్టు ముంబై మాజీ పోలీస్ కమిషనర్ ఆరోపించిన నేపథ్యంలో ఈ వింత రాజకీయ పరిణామాలు జరిగాయి. శరద్‌పవార్, అమిత్ షాల చాణక్య వ్యూహాలు ఏమిటో గానీ, ఇది కొవిడ్ మహమ్మారిని సమైక్యంగా ఎదుర్కోవలసిన సందర్భమిది. కుట్రలు, కుహకాలకు తావివ్వకూడని సమయమిది. కొవిడ్‌తో కుదేలయిన దేశ ఆర్థికవ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు మన రాజకీయ నాయకులు సంపూర్ణ శ్రద్ధ చూపాలని మీరు భావిస్తున్నారా? మంచిదే. కానీ అలా జరుగుతుందా? ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను త్వరితంగా ముగించారు. చాలామంది కేంద్రమంత్రులు న్యూఢిల్లీలో కాకుండా బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. ఆరునూరైనా బెంగాల్‌ను కైవసం చేసుకునేందుకు బీజేపీ కృతనిశ్చయంతో ఉన్నది. ఈ క్రమంలో కేంద్రప్రభుత్వం పార్టీ ప్రయోజనాలను నెరవేర్చేందుకు ప్రాధాన్యమిస్తోంది. కోల్‌కతాను సొంతం చేసుకునే వరకు పాలన, విధానపరమైన నిర్ణయాలకు తొందరపడవలసిన అవసరం లేదని న్యూఢిల్లీ పాలకులు భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ప్రధానమంత్రి సుహృద్భావ యాత్ర బెంగాల్లో ఎన్నికల ప్రయోజనాలు సాధించుకోవడమే లక్ష్యంగా సాగింది. ఆర్థికవ్యవస్థ వేగవంతంగా పునరుద్ధరణ అవుతోందని టీవీ స్టూడియోల్లో ప్రభుత్వాధికారులు చెబుతున్నారు. వ్యాపారవేత్తలు ఆర్థికవ్యవస్థ పుంజుకుంటుందని ఢంకా బజాయిస్తున్నారు. వాస్తవమేమిటి? కేరళ నుంచి అసోం దాకా ప్రయాణించండి. సర్వత్రా కనిపించే ఒక ఉమ్మడి అంశం ప్రజల ఆర్థికదురవస్థ. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికుల దైన్య బతుకులు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ వ్యాఖ్యను తప్పక గుర్తు చేసుకోవాలి: 'మనం బిఎస్‌ఇ, ఎమ్ఎస్‌ఇ గురించి ఆందోళన చెందుతున్నాం. అయితే ఎమ్ఎస్ఎమ్ ఈ గురించి పట్టించుకుంటున్న దెవరు?'కొవిడ్ కష్టకాలంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగాయి. ఉద్యోగాలు మటుమాయమవుతున్నాయి కార్మికులు, మధ్యతరగతి ప్రజల ఆదాయాలు తగ్గిపోతున్నాయి. ప్రతి రాజకీయ పార్టీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మరింత నగదు అందిస్తామని హామీ ఇస్తున్నాయి. అయితే బీజేపీ ప్రచారం మాత్రం మళ్ళీ మతకేంద్రితంగా ఉంది. హిందూ-ముస్లిం విభజనకు ప్రాధాన్యమిస్తోంది. అసోంలో సుగంధ తైలాల వ్యాపారి, పార్లమెంటు సభ్యుడు బద్రుద్దీన్ అజ్మల్‌ను ఒక 'శత్రుతుల్యుడైన' వ్యక్తిగా బీజేపీ పరిగణిస్తోంది. కేరళలో 'లవ్ జిహాద్' గురించి ఘోషిస్తోంది. శబరిమల, హిందూ ఆచారాల గురించి మాట్లాడుతోంది. ముస్లింలను బుజ్జగించడం, చర్చ్ తన హక్కుల గురించి పట్టుపట్టడం సమాజంలో సామరస్యాన్ని భగ్నం చేస్తాయని బీజేపీ విమర్శిస్తోంది. బెంగాల్లో మత పరమైన చీలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మమతా బెనర్జీ తన 'గోత్రం' గురించి చెప్పుకోవలసివచ్చింది. చండీ స్తోత్రాలను కూడా ఆమె వల్లె వేశారు. తమిళనాడులో మాత్రం బీజేపీ మతాన్ని ఎన్నికల పాచికగా ఉపయోగించుకోవడం లేదు. జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసేంతగా ఆ రాష్ట్రంలో ముస్లిం జనాభా లేకపోవడమే అందుకు కారణమని చెప్పితీరాలి. 'ప్రతిపక్షాలు లేని భారత్' ఎజెండాను విజయవంతం చేసేందుకు బీజేపీ కృతనిశ్చయంతో ముందుకు సాగుతుండగా ప్రతిపక్షాలు తమను తాము సరిగా కాచుకోలేకపోవడం శోచనీయం. కాంగ్రెస్ పార్టీకి పూర్తికాలం పని చేసే అధ్యక్షుడు లేడు. ఒకటి రెండు రాష్ట్రాలనైనా గెలుచుకోవాలని ఆ పార్టీ ఆశిస్తోంది. ఆ విజయాన్ని సమకూర్చగలరని రాహుల్ గాంధీపై కాంగ్రెస్ వాదులు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆయన డైవింగ్ నైపుణ్యాలు, అయికిడో కౌశల్యాలు ప్రదర్శించడం పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. కాంగ్రెస్ బాధ్యతలను పూర్తిస్థాయిలో చేపట్టడానికి ఆయన సిద్ధంగా ఉన్నారా లేదా అనేది తెలియదు. ఆయన సోదరి ప్రియాంక ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే ఆమె భావి పాత్ర ఏమిటనేది అనిశ్చితంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ పూర్వ ప్రతిష్ఠను ఆకాంక్షిస్తోంది. అయితే అందుకు ఒక క్రమ పద్ధతిలో పనిచేయడంపై కాకుండా అదృష్టాన్ని నమ్ముకుంటోంది. బెంగాల్‌లో తనను తాను 'బెంగాల్ పులి'గా ప్రకటించుకున్న మమత గుజరాత్ నుంచి వచ్చిన 'బయటి వ్యక్తుల'పై శక్తివంచన లేకుండా పోరాడుతోంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా జరిగిన 'దాడి'లో తన కాలికి తీవ్రగాయమయినందున కట్టు కట్టుకుని చక్రాల బండిలో కూర్చుని మరీ ఆమె ప్రచారం చేస్తున్నారు. ఆమె ఆశిస్తున్నట్టు ప్రజల సానుభూతి లభిస్తుందా? దీదీనే ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సరే, ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందా? లేదు అని చెప్పితీరాలి. కేంద్రంలోని అధికార పార్టీకే అన్ని విధాల అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఉత్తర భారతావనిలో పలు ప్రాంతాలలో రైతుల ఆందోళన కొనసాగుతోంది. కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళన ప్రారంభమై ఇప్పటికే నాలుగునెలలకు పైగా గడిచిపోయింది. ఆశ్చర్యమేమిటంటే కొత్త సాగుచట్టాల రద్దుకోసం ఉద్యమిస్తోన్న ఉత్తర భారతావని రైతులోకంలో కొవిడ్ కేసుల పెరుగుదల వినరావడం లేదు. డిజైనర్ దుస్తులు ధరించే పట్నంబాబుల కంటే పల్లెబిడ్డలకు కరోనా వైరస్‌ను ఎదుర్కొనే శక్తి ఎక్కువగా ఉందా? ఉండచ్చు, ఉండకపోవచ్చు గానీ 2021 భారత్‌లో 'కుచ్ భీ హో సక్తా హై!' (ఏదైనా సంభవించగలదు సుమా!)

# రాజ్యాంగ విలువల ఉపేక్షే 'ఊపా'

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని 'జాతీయ దర్యాప్తు సంస్థ' (ఎన్ఐఎ) దాడులు మళ్ళీ మొదలయ్యాయి. ప్రజా సంఘాల నాయకుల ఇళ్ళపై ఆకస్మికంగా విరుచుకుపడి గంటల తరబడి సోదాలు నిర్వహిస్తూ కుటుంబ సభ్యులను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నారు. తమ ఆఫీసుకు వచ్చి కలవాలని ఆ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేసి వెళ్ళిపోతున్నారు. ఈ వైఖరి భారత ఫెడరల్ స్ఫూర్తికి, రాజ్యాంగ సూత్రాల వెలుగులో పయనించే ప్రజాస్వామిక పరిపాలన విధానానికి విరుద్ధం. ఉన్నత విలువలతో సమాజ దిక్సూచిగా, ఆదర్శంగా నిలబడుతున్న ప్రజాసంఘాల నాయకులను టార్గెట్ చేసి సమాజం నుంచి మాయం చేసే ప్రక్రియ కొనసాగిస్తున్న ఎన్ఐఎ రాజ్యాంగేతర శక్తిగా రూపొందింది. 'చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం' (ఉపా) కేసులన్నింటనీ దర్యాప్తు చేస్తోంది. బిజెపి సర్కార్ చేతిలో బలమైన ఆయుధంగా ఊపా ఉపయోగపడుతోంది. 2021 మార్చి 31న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రజా సంఘాల నాయకుల ఇళ్ళ మీద ఎన్ఐఎ ఆకస్మికంగా దాడులు చేసి సోదాలు నిర్వహించి గంటల తరబడి ప్రశ్నించి వాళ్ళే తెచ్చిన మెటీరియల్‌ను ఇంట్లో పెట్టి, ఫొటోలు తీసుకుని నేరపూరిత వస్తువులు దొరికాయని, ఆ నేతలకు మావోయిస్టులతో సంబంధాలున్నాయని నిర్ధారించి మరునటి రోజు ఎన్ఐఎ కార్యాలయాల్లో హాజరు కావాలని నోటీసులు ఇచ్చి వెళ్ళిపోయారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా 30 మంది నివాసాలపై ఏకకాలంలో దాడి చేసి ఇదే పద్ధతిని అనుసరించారు. హైదరాబాదులో రఘునాథ్ పౌరహక్కుల సంఘం, జాన్ ప్రజా కళామండలి, దేవేంద్ర చైతన్య మహిళా సంఘం, శిల్ప చైతన్య మహిళా సంఘం, డప్పు రమేష్ ప్రజా గాయకుడు, స్వప్న చైతన్య మహిళా సంఘం, దేవేందర్ దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమంబీ ప్రొద్దుటూరులో వరలక్ష్మి విరసం, కర్నూలులో పాణి విరసం, ప్రకాశం జిల్లా గణపవరంలో అంజమ్మ - అమరుల బంధుమిత్రుల సంఘం, ప్రకాశం జిల్లా ఆలకూరపాడులో శిరీష, గుంటూరు జిల్లా తాడేపల్లిలో రాజేశ్వరి, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో చిట్టిబాబు, గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో చిలుకా చంద్రశేఖర్ పౌరహక్కుల సంఘం, వైజాగ్‌లో పద్మ రాజకీయ ఖైదీల విడుదల కమిటీ, వైజాగ్‌లో కెఎస్ చలం అడ్వకేట్, విఎస్ కృష్ణ మానవ హక్కుల వేదిక, శ్రీకాకుళం జిల్లా రాజమండ్రిలో నీలకంఠం ప్రజాకళామండలి, గూడూరు గ్రామంలో జోగి కోదండం అమరుల బంధుమిత్రుల సంఘం, పల్లిసారధి గ్రామంలో పి.సుమ చైతన్య మహిళా సంఘం, హైదరాబాదులోని కోఠిలో ఉన్న ఇల్లు, వైజాగులో బాలకృష్ణ రాజకీయ ఖైదీల విడుదల కమిటీ, శ్రీరామమూర్తి పౌరహక్కుల సంఘం, నర్సరావుపేటలో వై.కోటేశ్వరరావు దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం, వైజాగ్‌లో అన్నపూర్ణ ప్రగతిశీల కార్మిక సంఘం, మంగళగిరిలో బి.కొండారెడ్డి ప్రగతిశీల కార్మిక సంఘం, విజయవాడలో దుడ్డు ప్రభాకర్, గుంటూరు న్యాయవిద్యార్థి క్రాంతి, తెనాలిలో కృష్ణ- కుల నిర్మూలన పోరాట సమితి మొదలైన వారి ఇళ్ళపై దాడి చేసి, ఏడు, ఎనిమిది గంటల పాటు ఏకధాటిగా సోదాలు నిర్వహించారు. పుస్తకాలు, సాహిత్యం, పెన్‌డ్రైవ్‌లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్‌డిస్క్‌లు, డబ్బులు తీసుకెళ్ళారు. ఈ సోదాలో 70 హార్డ్ డిస్క్‌లు, 19 పెన్‌డ్రైవ్‌లు, 40 సెల్‌ఫోన్‌లు, 44 సిమ్‌కార్డులు, 184 డివిడిలు, ఒక ల్యాప్‌టాప్, ఆడియోరికార్డర్, ఆయుధాలు, మావోయిస్టు సాహిత్యం, జెండాలు, ప్రెస్ నోట్లు, 10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లుగా ఎన్ఐఎ ప్రకటించింది. మావోయిస్టులతో ప్రజాసంఘాల నాయకులకు సంబంధాలున్నాయన్న ఆరోపణ పోలీసులు తగినంతగా పరిశోధన చేసి నిర్ధారించిన అంశం కాదు. కేవలం ప్రజా సంఘాల లెటర్‌ప్యాడ్‌లు సేకరించి, అందులోఉన్న బాధ్యుల పేర్ల మీద నేరారోపణ చేయదలచి చేస్తున్న పని ఇది. యాదృచ్ఛికంగా అరెస్టయిన ఒక వ్యక్తి వెల్లడించినట్లుగా పోలీసులు రాసిన ఒక ఒప్పుకోలు పత్రంపై అతడితో బలవంతంగా సంతకం చేయించి, 'ఇదిగో ఈయన వెల్లడించాడు కనుక వారికి మావోయిస్టులతో సంబంధాలున్నాయి'అంటూ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారు. ఉపా చట్టం, పబ్లిక్ సెక్యూరిటీ చట్టం కింద సెక్షన్లు నమోదు చేసిన వెంటనే ఎన్ఐఎ వాలిపోయి అమాంతంగా వ్యవహారాన్నంతా తన చేతిలోకి తీసుకుని నిందితుల జీవితాలతో చెలగాటమాడుతోంది. జప్తు చేసుకున్న హార్డుడిస్కుల్లో వారికి కావల్సిన నేరపూరిత సమాచారం దొరకదు కనుక చౌకబారు ఎత్తుగడలకు పాల్పడి అందులో అలాంటి సమాచారం నింపుతారు. సోదాల కోసం వచ్చినప్పుడు తమతో తెచ్చుకున్న సామాగ్రిని ఇంట్లో పెట్టి ఫొటోలు తీసేవాళ్ళు, తమ చేతికి చిక్కిన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లలో తప్పుడు విషయాలు చేర్చరని ఎలా భావించగలం? గతంలో ప్రొఫెసర్ సాయిబాబా కేసు విషయంలో హార్డ్‌డిస్క్‌లు ఎత్తుకుపోయిన పోలీసులు, టాంపరింగ్‌తో వాటిని నేరమయం చేసి జీవితఖైదు పడేలా చేశారు. న్యాయస్థానాలు నిష్పక్షపాతం, స్వతంత్రత కోల్పోయి రాజకీయ ఒత్తిడులకు లొంగిపోయేంతగా బలహీనపడ్డాయి. ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సాక్ష్యాల ఆధారంగా శిక్షలు వేయడం ఈ శతాబ్దపు విషాదం. భీమాకోరెగాం కేసు విషయంలో కూడా కంప్యూటర్లు హ్యాక్ అయ్యాయి. హ్యాక్ అయిన సమాచారం ఆధారంగా అరెస్టులు కొనసాగాయి. వీటి ఆధారంగానే శిక్షలు నిర్ధారించే అవకాశాలున్నాయి. భీమాకోరెగాం నిందితుల్లో ఒకరైన హక్కుల నేత రోనా విల్సన్ ల్యాప్‌టాప్ హ్యాక్ చేసి ఓ 10 లేఖలు అందులో జొప్పించారు. ఇది ఆయన అరెస్టుకు ముందే జరిగింది. హ్యాక్ అయిన విషయాన్ని మసాచుసెట్స్‌కు చెందిన ఆర్సెనల్ కన్సల్టింగ్ అనే డిజిటల్ ఫోరెన్సిక్ సంస్థ బయట పెట్టింది. ఇతర నిందితుల ల్యాప్‌టాప్‌లు కూడా సైబర్ దాడికి గురై ఉండవచ్చు. రోనావిల్సన్‌తో పాటు విప్లవ కవి వరవరరావు, సుధా భరద్వాజ్, వెర్నన్ గోంజాల్వెజ్, అరుణ్ పెరీరా, గౌతమ్ నవలఖా, సురేంద్ర గాడ్లింగ్, సుధీర్ ధావాలే, సోమాసేన్, ఆనంద్ తేల్‌తుంబ్డే మొదలైన హక్కుల కార్యకర్తలను అరెస్టు చేసి రెండున్నరేళ్ళు గడుస్తున్నా బెయిల్ మంజూరు చేయడం లేదు. చత్తీస్‌గఢ్ నుంచి అదే కేసులో 82 సంవత్సరాల స్టాన్‌స్వామిని అరెస్టు చేశారు. ఆ వృద్ధుడికి చేతులు వణుకుతాయి గనుక, తన చేతులతో అన్నం తినలేని సమస్యలతో పాటు అనారోగ్య కారణాల వల్ల కూడ బాధపడుతున్నాడు. వీరిలో వరవరరావుకు మాత్రమే బెయిలు మంజూరు చేసి బొంబై దాటి వెళ్ళొద్దని షరతులు విధించారు. మహారాష్ట్ర ప్రభుత్వం, ఇది తప్పుడు కేసు అని భావించి కొట్టివేసే సందర్భంలో ఎన్ఐఎ ఈ కేసును తనకు తానే బదలాయించుకుని దర్యాప్తు చేస్తోంది. కేంద్రప్రభుత్వానికి ఎన్ఐఎ ఓ పనిముట్టుగా మారి వ్యక్తి స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా తయారైంది. ఎన్ఐఎ దర్యాప్తు అంత నిందితుల ల్యాప్‌టాపుల్లోని సమాచారం మీద, లేఖల మీద ఆధారపడి ఉంటోంది. దాని ఆధారంగా కేసులు కొనసాగుతున్నాయి. భారతదేశంలో హక్కుల ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. ముందే సైబర్ దాడి జరిపి దాని ఆధారంగా మేధావులను నిందితులుగా చేసి దర్యాప్తు జాప్యం చేస్తూ నిండైన వ్యక్తిత్వాలను జైలుగోడలకు పరిమితం చేస్తోంది. ప్రజలను అనాథలను చేస్తూ హక్కుల గురించి




అడిగేవారు లేకుండా చేస్తోంది. ఉపా క్రూరమైన చట్టం. వ్యక్తిస్వేచ్ఛకు భంగకరం. ఇప్పటి వరకు ఈ చట్టం కింద దేశవ్యాప్తంగా దాదాపుగా 5200 మందిని నిర్బంధించారు. టెర్రరిస్టు కార్యకలాపాలను అరికట్టడం కోసం రూపొందించిన ఈ చట్టం కింద మగ్గిపోతున్నది మాత్రం సామాన్య ప్రజలే. గతంలో అమలుపరచిన టాడా, పోటాకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు చేస్తే ప్రభుత్వం దిగి వచ్చి వాటిని రద్దు చేసింది. మళ్ళీ కొంతకాలం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు చట్టాలను మించిన భయంకరమైన ఉపాను ప్రజల మీద రుద్దింది. దీనిని కూడ రద్దు చేసేంత వరకు మరోసారి ప్రజలు మరింత ఐక్యమై పోరాడాలి. ఉపాను వ్యతిరేకించడమంటే హింసను సమర్థించడమేనని బిజెపి అపవాదు వేసినా భయపడవలసిన పని లేదు. రాజ్యాంగం పౌరులకు హామి ఇచ్చిన ప్రాథమిక హక్కులకు, న్యాయస్థానాల నిష్పాక్షికతకు, సాధారణ విచారణ పద్ధతులకు ఉపా వ్యతిరేకం కనుక దాన్ని వ్యతిరేకిద్దాం. ఆ చట్టం కింద దేశవ్యాప్తంగా నిర్బంధించిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, అనేక ప్రజాసంఘాల నాయకుల మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను వెంటనే రద్దు చేయాలని, సోదాలు, దాడులు, అరెస్టులు ఆపివేయాలని ఉద్యమిద్దాం.

## బరికిరువైపులా.....

అణువణువూ
రాజ్యం భయాన్ని
అభయంగా బహూకరిస్తున్నప్పుడు
గొంతు పెగలకపోయినా పరవాలేదు
అర్థం చేసుకోవచ్చు!
నిజాలు తెలిసిన కొన్ని మనోనేత్రాలు
బలవంతంగా
మూతబడిపోతాయప్పుడు
అయినా అర్థం చేసుకోవచ్చు!
ప్రాణం ఎవరిదైనా
దేనిదైనా విలువైనదే!
నూరేళ్ల బతుకు బుగ్గిపాలౌతుంటే
బాధాకరమే కదా!
అయినా, బతుకు గగనమైన చోట
జీవితం బందూకుల కౌగిలిలో
ఒదిగిపోదు, ఒరిగిపోదు!
కాలికింద మట్టే
కందకాలై సమాధులౌతుంటే
ఉష్ట్రపక్షై తలెగరేస్తుంది!
జింకలూ, పులులూ
సహజీవనం చేయాలనుకోవడం
భ్రమల్ని వెండిపళ్ళాలలో
పంచిపెట్టడమే!
బరిలో రెండు లక్ష్యాలు
దిగబడ్డప్పుడు
పూల జల్లులు కురవవు!
వసంతం ఎదురొచ్చి స్వాగతించదు!
చెట్టున వడ్రంగి పిట్ట గీతోపదేశాల్నీ
ఒడ్డున తెల్లచొక్కా ముక్తాయింపుల్నీ
చరిత్ర అసహ్యించుకుంటుంది!!

- శ్రీకృష్ణ, 9494146764

# పారిశుద్ధ్యం పనులు రోజువారీగా చేపట్టాలి

- బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదు
- కరోన నివారణకు టీకా వేయించుకోవాలి
- పట్లూరు గ్రామంలో మీతో నేను కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 ప్రజా పాలన : పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్యం పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ కు సూచించారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలో గల పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ఆధ్వర్యంలో మీతో నేను కార్యక్రమంలో భాగంగా గల్లీ గల్లీ తిరుగుతూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పల్లె ప్రగతి సక్రమంగా సాగాలని సూచించారు. లిమీతో నేనులి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సమస్యలను ప్రజల కష్టాలను ఓపికగా విన్నారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ కాలనీలో ఒక కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని, అక్కడక్కడ వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరి చేయాలని పేర్కొన్నారు. పగటి సమయంలో విద్యుత్ దీపాలు వెలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రైతు బీమా పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించి లబ్ది పొందేలా చూడాలని వ్యవసాయ అధికారులను కోరారు. కరోనా ఉధృతి రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో అందరూ తప్పక తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన అందరూ విధిగా టీకా వేయించుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు ఉపయోగించి జబ్బులను తరిమికొట్టాలని వివరించారు. ప్రతిరోజు త్రాగునీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులు, వాటర్ మెన్ ను ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త ఎవరికి వారు ఇంటి దగ్గర వేరు చేసి చెత్త ట్రాక్టర్లో వేయాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. పశు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

లిసీఎంఆర్ఎఫ్ కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ : శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు లబ్ధిదారులకు మంజూరైన 7 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 52 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మర్పల్లి మండల ఉపాధ్యక్షుడు ద్వేవరద్దేశి అశోక్, ఎంపిపి లలిత రమేష్, పిఎసిఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లేష్, ఎంపీటీసీ స్వప్న, కో ఆప్షన్ సభ్యులు సోయల్ షరీఫ్ ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, మండల అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కరోనా రోగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

రాయికల్, ఏప్రిల్ 09(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల క్రాస్ రోడ్డులో గల బిగ్ బాస్ చికెన్ సెంటర్ యజమాని కల్లేడ పవన్ కుమార్ కరోనా వచ్చిన రోగులకు కిలో చికెన్ ,డజన్ ఎగ్స్ , ఆయిల్ ప్యాకెట్ లు మరియు ఇతర నిత్యవసర సరుకులతో పాటు సానిటైజర్,మాస్క్ లు అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా రోగులు బయటకు వెళ్లలేని పరిస్థితిలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిపై సమాజంలో చిన్నచూపు నెలకొందని, చుట్టుపక్కల వారు రోగులకు సహకారం అందించాలని అన్నాడు.మరియు ఇమ్యూనిటీ బూస్టర్ గా చికెన్,ఎగ్స్ పనిచేస్తాయి అందుకే వాటిని పంపిణీ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా టీకాను వేసుకొని కరోనాను నివారిదాం

### కుస్తాపూర్ గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మీ మహిపాల్



మల్లాపూర్, ఏప్రిల్ 09 ప్రజాపాలన ప్రతినిధి : మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మీ మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని కరోన బాధితుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అలాగే గ్రామంలో మాస్క్ లేకుండా విధుల్లో తిరిగేవారికి జరిమానా విధించడం జరిగింది. ప్రతి ఒక్కరు మాస్క్ తప్పనిసరిగా ధరించి ఉండాలని చూచిస్తూ, 45 ఏళ్లు దాటిన వారికి కరోనా వ్యాక్సిన్ టీకాలు తప్పనిసరి వేయించుకునే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ జగదీశ్వర్, గ్రామ సెక్రటరీ నరేష్, ఉపసర్పంచ్ ప్రదీప్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ మరియు సి ఏ లు పాల్గొనడం జరిగింది.

## అంబారి పేట సర్పంచ్ దుర్గం లక్ష్మి భర్త తిరుపతి ని పరామర్శించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, ఏప్రిల్ 09 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం అంబారి పేట గ్రామ సర్పంచ్ దుర్గం లక్ష్మి భర్త టి.ఆర్.ఎస్ నాయకులు తిరుపతిని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం రోజు పరామర్శించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తిరుపతి లక్ష్మిని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎలెటి కృష్ణారెడ్డి, సర్పంచులు గెల్లి శేఖర్, మారం జలంధర్ రెడ్డి, తె.రా.స నాయకులు చుక్క శంకర్రావు గుండాటి రాజేశ్వర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

## బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మదన్ లాల్‌కు సన్మానం





నెల్లికుదురు ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎన్నికైన బీజేపీ యువ నాయకులు గుగులోతు మదన్ లాల్ ను ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛాలు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కారు పోతుల చంద్రమౌళి గౌడ్ మాట్లాడుతూ..మండలంలో పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయా ప్రాంతాలలో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేయాలని కోరారు. సన్మాన గ్రహీతబీజేపీ యువ మోర్చా రాష్ట్ర నూతన అధికార ప్రతినిధి మదన్లాల్ మాట్లాడుతూ..తన నియామకం ఉదాహరణ అన్నారు. యువ మోర్చా రాష్ట్ర పదవిలో నియామక వెనుక ప్రతి కార్యకర్త నాయకుల సహకారం ఉందన్నారు. నూతన పదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందని పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికలు పురస్కరించుకొని అధికార పార్టీ వారు తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడి చేయడం తెలిసి కూడా పోలీసులు అధికార పార్టీకి సహకరిస్తూబిజెపి వారిపై కేసులు పెట్టడం దారుణమన్నారు. బండి సంజయ్ నేతృత్వంలో బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అంతకుమునుపు మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మునిగలవీడు ఎంపీటీసీ నల్లాని పాపారావు,పార్టీ నాయకులుబైరు పటేల్ రవి గౌడ్ ఎడ్ల మహేష్,యుగేందర్ తాళ్ల పెల్లి వాసు గౌడ్.జిలకర యాకయ్య యాకీరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

### ప్రగతిలో ఉన్న పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు:మంత్రి కొప్పుల, జడ్పీ చైర్ పర్సన్ వసంత జడ్పీ సమావేశంలో జిల్లా అధికార యంత్రాంగంపై తీవ్ర అసమానంతో ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు

జగిత్యాల, ఏప్రిల్ 09 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సమావేశం జగిత్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అధ్యక్షతనలో ఉదయం 11 గంటలకు మొదలైన సమావేశం ముందుగా మహిళ శిశు సంక్షేమ పిల్లాల వికలాంగుల శాఖపై మొదలు కాగా సంక్షేమం వ్యవసాయం మార్కెటింగ్ పై చర్చ జరుగగా పశు సంవర్ధక శాఖ అధికారిపై స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ గొర్రెల కొనుగోలు అంశంలో పారదర్శకత పాటించాలని గొర్రెల కొనుగోలును వ్యాపారంగా మార్చొద్దని అధికారుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరైన సందర్భంలో గ్రామీణాభివృద్ధి శాఖపై పల్లెప్రగతి సీడ్ ప్రాసెస్ వ్యవసాయ కల్లాలు రైతువేదికలు హరితహారం ఇరిగేషన్ వరుదకాలువ రోళ్లవాగు ప్రాజెక్టు మార్కెటింగ్ మ్యాంగో సెంటర్ ఇరిగేషన్ మిషన్ భగీరథ ఎస్సారెస్పీ నీళ్లు కోవిద్ - 19 కరోనా వ్యాప్తి నిర్మూలాన తదితర అంశాలపై తీవ్ర స్థాయిలో చర్చ కొనసాగింది. కోడీమ్యాల మండలంలోని వరుదాకాలువ ద్వారా వివిధ కాలువల ద్వారా నీరు రాక తీవ్ర ఇబ్బందులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఏ చేస్తున్నారని అధికారులపై చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ విరుచుకుపడ్డారు. జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి బాగస్వాములు కావాలని.. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సమావేశంలో తీవ్రమైన చర్చ నడిచింది దానిని దృష్టిలో పెట్టుకొని జిల్లా యంత్రాంగం అంకిత భావంతో పని చేయాలని మంత్రి ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ న్యారదాసు లక్ష్మణ్ రావు కలెక్టర్ రవి గుగులోత్ సంయుక్త కలెక్టర్ అరుణశ్రీ జడ్పీ సీఈవో శ్రీనివాస్ జిల్లా ఉన్నత అధికారులు వివిధ మండలాల జడ్పీటిసిలు ఎంపీపీలు పాల్గొన్నారు.






## సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు

### ఎం.పి.టి.సి పెద్దూరి హారిక భరత్ కుమార్



వెల్గటూర్, ఏప్రిల్ 09 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలంకాళేశ్వరం లింక్ టూ లో ఉపాధి కోల్పోతున్న వెల్గటూర్ గౌడ కులస్తులు సంఘానికి గతంలో నాలుగు ఎకరాల భూమిని మంత్రి మంజూరి చేసినారు. ఇట్టి భూమిలో హైబ్రిడ్ ఈత చెట్లను తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాటి గౌడ కులస్తులకు జీవనోపాధి భరోసా ఇచ్చారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ మరోసారి గౌడ కులస్తుల కోసం 43 లక్షల 35 వేల నష్ట పరిహార రూపాయల చెక్కును ఎల్లమ్మ పట్నాలు బోనాల జాతర ముఖ్య అతిథిగా విచ్చేసి శనివారం రోజు సంఘ సభ్యుల అధ్యక్ష కార్యదర్శి లకు అందించారు.వీరి అభివృద్ధికి సహకరించిన మంత్రి అదేవిధంగా గంగ పుత్రులు ఉపాధి నిమిత్తం ఏర్పరచుకున్న ఏడరాళ్లను కాలేశ్వరం లింకు టూ పంపు నిర్మాణం లో ఉపాధి కోల్పోతున్న గంగపుత్రులు మంత్రిని కలిసి అడిగిన వెంటనే సంబంధిత ఏజెన్సీ వాళ్ళతో మాట్లాడి వారికి 20 లక్షల నగదును గంగపుత్రుల సంఘానికి ఇప్పించిన మంత్రి అదేవిధంగా ప్రభుత్వం తరపున 25 లక్షలతో ఫిష్ మార్కెట్ మంజూరి చేస్తానని మాట ఇచ్చిన మంత్రికి ఎం.పీ.టీ.సీ హారిక భరత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోవిడ్ నియంత్రణపై రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



జగిత్యాల, ఏప్రిల్ 09 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర డీజీపీ విడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా ఎస్పీ సింధు శర్మతో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు. కరోనా సెకండ్ వేవ్ తీవ్రత గురించి ప్రజలకు వివరిస్తూ నివారణకు ప్రతిఒక్కరు మాస్క్ ధరించడం అత్యంత ప్రధానమని ప్రజలకు అవగాహన కలిగించాలని డిజీపీ సూచించారు. పోలీసు సిబ్బంది స్వయంగా కోవిడ్ నిబంధనలు పాటించడం కుటుంబ సభ్యుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని కోవిడ్ అంటువ్యాధి వలన గతంలో ఎదుర్కొన్న కష్టనష్టాలను తెలుపుతూ ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వివిధ శాఖలు స్వచ్ఛంద సంస్థల సమన్వయం సహకారంతో కరోనా నియంత్రణకు కృషి చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్పీలు వెంకట రమణ ప్రతాప్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్రరావు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్ పాల్గొన్నారు.

## వలిగొండ లో ఆరుగురికి కరోనా పాజిటివ్ నిర్ధారణ

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బుధవారం 17 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఆరుగురికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వారికి కరోనా పట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలు తెలిపి హెూమ్ క్వారెంటైన్ చేసినట్లు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## జెజెఎస్ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రైవేట్ టీచర్ చంద్రశేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



జగిత్యాల, ఏప్రిల్ 09 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ప్రవేట్ టీచర్ గడప చంద్రశేఖర్ కు మనోధైర్యం కల్పిస్తూ ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ (జెజెఎస్) ఆధ్వర్యంలో మనోధైర్యం కల్పిస్తూ ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించారు. భవిష్యత్ లో భరోసాగా జెజెఎస్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెజెఎస్ రాష్ట్ర కమిటీ సలహాదారు సైకాలజిస్ట్ బి. రాజేందర్ జెజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూస సాయికిరణ్ జెజెఎస్ జిల్లా కన్వీనర్ పి.శంకర్ సైకాలజిస్ట్ జెజెఎస్ సలహాదారు బి.రాజేందర్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె హరీశ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి టి. విజయ చార్యులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా జంపాల రజిత



బెల్లంపల్లి మార్చి 9 ప్రజాపాలన ప్రతినిధి:బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించిన జంపాల రజిత,ప్రభుత్వం చేసిన సాధారణ బదిలీల్లో భాగంగా యాదగిరిగుట్ట మునిసిపాలిటీ నుండి బెల్లంపల్లి కి రాగా బెల్లంపల్లి లో పనిచేసిన ఆకుల వెంకటేష్ లక్సెట్ పేట మున్సిపాలిటీ కీ బదిలీపై వెళ్లినారు, ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు, తెరాస నాయకులు రజితకు స్వాగతం పలుకుతూ వెంకటేష్ కి వీడ్కోలు పలికారు.

# మధిర మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల





మధిర,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీపరిధి లో లో లోటిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్లాది వాసు గారికి, చావ రవి గారికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చేతుల మీదగా పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. అనంతరం 15 లక్షల రూపాయల తో నూతనంగా మధిర పట్టణ పరిధిలో %=ఎ% కాంప్లెక్స్ వద్ద సైడ్ డ్రైన్, అంబేద్కర్ సెంటర్ వద్ద సైడ్ డ్రైన్, బైపాస్ టు భరత్ స్కూల్ రోడ్ వరకు నూతనంగా నిర్మిస్తున్న టువంటి సి సి రోడ్డు కల్వర్టు సైడ్ డ్రైన్ లకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, కమిషనర్ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ చావా వేణు,మధిర పట్టణ ఇన్చార్జ్ కనుమూరి వెంకటేశ్వర్లు ,మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు జయకర్,పదో వార్డు కౌన్సిలర్ మల్లాది వాసు, రెండో వార్డు కౌన్సిలర్ ఇక్బాల్, 21 వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి, చావా రవి, పుచ్చకాయలో వెంకట నారాయణ,ఓంకార్, మేడికొండ కిరణ్, శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, జెవి రెడ్డి,యువజన నాయకులు కోన నరేందర్ రెడ్డి, రాము,గూగుల్ కృష్ణ తదితర పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## మధిర లో కోవిడ్ వేక్సిన్ సెంటర్‌ను సందర్శించిన బీజేపీ మధిర పట్టణ కమిటీ

మధిర,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:మధిరలో, ప్రభుత్య వైద్యులు, అనిల్ గార్ని కలసి కోవిడ్ వేక్సినేషన్,పక్రియ,ఎలాజరుగుతుంది, అనీ తెలుకోవటం జరిగింది,ఈసందర్భంగా, నాయకులు మాట్లాడుతు, మధిర లో వేక్సినేషన్ పక్రియ వేగంగా జరుగుతుంది అనీ 45సంవత్సరాలు పైబడిన వారు, వేక్సిన్ టీకా వేయించుకోవాలని, కరోనా వైరస్ ను పూర్తిగా అంతరిమి వేయాలి అంటే, ప్రతి ఒక్కరు, వేక్సిన్, టీకా తుసుకోవాలని కోరటం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, బీజేపీ సీనియర్ నాయకులు, రామిశెట్టి నాగేశ్వరావు, %ఎజఅ% సోమేశ్వరావు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు, బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్ర బాబు, తదితరులు పాల్గున్నారు.

## ఇలా ఉంటే కరోనా ఎందుకు రాదు

మధిర,ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సింగ్ కోసం బారులు తీరిన జనం. వ్యాక్సిన్ కోసం వచ్చిన ప్రజలు కనీసం నిబంధన అమలు లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంపులుగా వరుసలో నిల్చున్న వైనం. అయినా స్పందించన వైద్యఅధికారులు. లేనివారికి రోగం వస్తుందని వాపోతున్నారు. ఆస్పత్రిలో నైనా కనీస నిబంధనలు అమలు చేయాలని కోరుతున్నారు. అలాగే రెండో డోస్ వ్యాక్సిన్ కోసం వచ్చిన వారికి సపరేట్ లైన్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇలా అయితే సమస్య మరింత ఉత్పన్నం కావడం ఖాయం. ప్రజలు కోరుకుంటున్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**విటిజిసిఈటి చీఫ్ కన్వీనర్ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 ప్రజా పాలన : తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యా సంస్థలైన టిఎస్ డబ్ల్యూఆర్ఈఈఐఎస్, టిటిడబ్ల్యూఆర్ఈఐ ఎస్, ఎంజెపిటిబిసి, డబ్ల్యూఆర్ఈఐఎస్ లలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు 2021-22 విద్యా సంవత్సరమునకు గాను తేది. 7.3.2021 న టీఎస్ డబ్ల్యూఆర్ఈఐ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన జిల్లా స్థాయి నుండి మండల, గ్రామీణ స్థాయి విద్యార్థులు అధిక సంఖ్యలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని అయన సూచించారు. గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 15.04.2021 గా వివరించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## నాగార్జునసాగర్ ప్రచారంలో భాగంగా జానా రెడ్డిని కలిసిన మధిర నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు



మధిర, ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రం నాగార్జునసాగర్ ఉప ఎన్నికల సందర్భంలో శ్రీ జానారెడ్డిగారి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం నుండి లిఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు మేళం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ జారెడ్డిగారినిమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారులిఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు: డివిజన్ అధ్యక్షులు తలపుల వెంకటేశ్వర్లు బిసి సెల్ అధ్యక్షులు ఉద్దండయ్యా ఎస్సి సెల్ అధ్యక్షులు గద్దల లాలయ్య డివిజన్ అధ్యక్షులు మాగం ప్రసాద్ చౌదరి అంబారుపేట రామారావు సువర్ణ కంటి రామకృష్ణ దోర్నాల సునీల్ కోట నాగరాజు కోట డేవిడ్ పుట్టా పుల్లారావు గద్దల విజయ్ు తదితరులు బయలుదేరారు.

## పట్టణ అభివృద్ధే ప్రథమ లక్ష్యం:మున్సిపల్ చైర్ పర్సన్ గుళ్ళపల్లి మంజుల రమేష్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 ప్రజా పాలన : పట్టణ పరిధిలోని ప్రతివార్డును అభివృద్ధి చేయుటకు అహర్నిశలు కృషి చేస్తానని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ కొండేటి కృష్ణ ఆధ్వర్యంలో సి సి రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 34 వార్డులలో సిసి రోడ్లు పారిశుద్ధ్యం డ్రైనేజీలు నిర్మాణం చేస్తామని వివరించారు. 5 లక్షల నిధులతో మేకల అంజయ్య ఇంటి నుండి ఆర్ అండ్ బి మేయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, మున్సిపల్ సిబ్బంది శివ, రామకృష్ణ, ఉదయ్, పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ తీసుకున్న యూటీఎఫ్ నాయకులు




వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో రోజురోజుకు కరోనా విజృంభించి కేసులు పెరుగుతున్నాయని వీటి నివారణకు ముందు జాగ్రత్తగా 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ సురక్షితమైన ఏలాంటి దుష్పరిణామాలు లేని కరోనా వ్యాక్సిన్ తీసుకొని రక్షణ పొందాలని యు టి ఎఫ్ జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్ అన్నారు. మండల పరిధిలోని వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆయన కోవిడ్ టీకా వేయించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరోనా నివారణ చర్యలు పాటించుకుంటూ వ్యక్తిగత దూరాన్ని పాటిస్తూ మాస్కులు ధరించి చేతులను శానిటైజర్ చేసుకోవడం వల్ల కరోనాను అరికట్టవచ్చని అన్నారు.ఎలాంటి భయం లేకుండా కోవిడ్ టీకా వేయించుకొని కరోనాను తరిమి కొట్టాలని ఆయన అన్నారు.

## రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు మంత్రి కొప్పుల ఈశ్వర్

**గౌడ సంఘానికి 43 లక్షల 35 వేలు చెక్కు అందజేత**



వెల్గటూర్, ఏప్రిల్ 09 (ప్రజా పాలన ప్రతినిధి). : వెల్గటూర్ మండలం కేంద్రం, రాజక్క పల్లి గౌడ సంఘం సొసైటీ కి 43 లక్షల 35 వేల నష్ట పరిహారాన్ని తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం రోజు అందజేశారు. వెల్గటూర్ మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల, బోనాలు, జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎల్లంపల్లి లింకు టూ ప్రాజెక్టులో ముప్పునకు గురై ఉపాధి కోల్పోతున్న వెల్గటూర్, రాజక్కపల్లి గౌడ్ అన్నలకు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి పట్టాను అందించామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తుల అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఉపాధి కోల్పోతున్న మత్స్య కార్మికులకు గత వారంలో 20 లక్షల పరిహారాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ.కునమల్ల లక్ష్మీ లింగయ్య, జడ్.పి.టి.సి. బి. సుధారాణి రామస్వామి, సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, గౌడ కుల సంఘం అధ్యక్షులు బందెల నరసయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బూరగడ్డ సతీష్ గౌడ్, స్థానిక ఎం.పి.టిసి పెద్దూరి హారిక భరత్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏలేటి కృష్ణారెడ్డి,తె.రా.స అధ్యక్ష కార్యదర్శులు చల్లూరి రామచంద్ర గౌడ్, సింహాచలం జగన్, తె.రా.స వెల్గటూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్, చుక్క శంకర్రావు,రాజేశ్వర్ రెడ్డి,బందెల ఉదయ్ గౌడ్ బందెల రాజయ్య గౌడ్, మద్ది మురళి, కమిటీ సభ్యులు సర్పంచులు ఎం.పీ.టీ.సీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోపన్ పల్లి తాండాలో ప్రజా సమస్యలపై కార్పొరేటర్ బస్తి బాట



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తాండాలో శుక్రవారం అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ ప్రజా సమస్యలపై బస్తి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా బస్తీలో డ్రైనేజి, సీసీ రోడ్డులు, వీధి దీపాల పనితీరుపై తనిఖీ చేశారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ సూచించారు. ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని, స్థానికులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. అప్పుడే సమస్యలకు సత్వర పరిష్కారం సులభతరమవుతుందన్నారు. ఈ బస్తీబాట కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలను మానవత్వంతో ఆదుకోవాలి

**సామాజిక సేవ రత్న అవార్డు గ్రహీత భేరి రామచందర్ యాదవ్**

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : అనాధ పిల్లలను ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆదుకోవాలని సామాజిక సేవ రత్న అవార్డు గ్రహీత, గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీ భేరీ వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్టు చైర్మన్ భేరీ రామచందర్ యాదవ్ మల్కాజ్గిరి గౌతమి నగర్ మదర్ ఇండియా ఆశ్రమం నిర్వాహకులు జి వెంకటస్వామి శ్రీనివాస్ వారికి పదివేల రూపాయలు ఆశ్రమ నిర్వాహకులకు అందించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి నిరుపేద విద్యార్థులకు ఆకలి తీర్చడానికి భేరి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలు ఎక్కడ ఈ మారుమూల గ్రామంలో ఉన్న సరే ఈ యొక్క ఆశ్రమంలో చేర్పించాలని ఆశ్రమం నిర్వాహకుల ఫోన్ నెంబర్ 9908806269 ఈ నెంబర్ కు సంప్రదించగలరన్నారు. బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ అందించాలని అనాధ పిల్లలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భేరీ వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్టు డైరెక్టర్ బేరి శ్రీనివాస్ యాదవ్, ట్రస్ట్ నెంబర్ బేరి అనురాధ యాదవ్, బేరి సంధ్యా యాదవ్, చంద్ర శేఖర్ యాదవ్, సాయి కిరణ్ యాదవ్, మిద్దెల కీర్తి యాదవ్, మిద్దెల దీక్షిత్ యాదవ్, ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రవి కుమార్ యాదవ్




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : విజృంభిస్తున్న కరోనా నేపథ్యంలో శుక్రవారం లింగంపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బిజేపీ నాయకులు ఎం.రవి కుమార్ యాదవ్ సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పెరుగుతున్న కరోనా దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రంగా వుంచాల్సిందని సిబ్బందిని ఆదేశించారు. పరీక్షలకు వచ్చిన వారిని మెరుగైన వైద్యం అందుతున్నదాని పరామర్శించారు. స్థానిక నాయకులు ఎల్లేష్ ఆధ్వర్యంలో హాస్పటల్ ను సందర్శించిన రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఆస్పటల్ లో వ్యాక్సిన్ కొరత, సిబ్బంది కొరత చాలా ఉన్నదని, సిబ్బంది కొరత వల్ల కరోనా టెస్టులు చేయడానికి చాలా సమయం పడుతుందని వెంటనే ప్రభుత్వం సిబ్బంది కొరత లేకుండా చూడాలని, వ్యాధిగ్రస్తుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రవికమార్ యాదవ్ సూచించారు.

## టిఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న మల్లాది వాసు, చావా రవి

మధిర, ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మల్లాది వాసు, కాంగ్రెస్ నాయకులు చావా రవి ఈరోజు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరు శ్రీనివాసరావు పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, పట్టణ బాధ్యులు కనుమూరి వెంకటేశ్వరరావు, రైతుబంధు అధ్యక్షులు చావా వేణు, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, కోన నరేందర్ రెడ్డి ,జేవీ రెడ్డి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి, మోడీల పరిధిని మించిన ఆర్ఎస్ఎస్ ఎజెండా




ప్రాచీన కాలంలో బ్రాహ్మణులకు నేరుగా ఏ అధికారమూ వుండకపోయినా, మొత్తం పెత్తనం అంతా వారే చెలాయించారు. ఆ విధంగానే, ఆర్ఎస్ఎస్ కేవలం ఒక సాంస్కృతిక సంస్థగానే తన అవతారాన్ని కొనసాగిస్తూ తెర వెనక నుండి తన ఎజండాని అమలు జరిపించడానికి తగిన వ్యూహాన్ని రచించింది. ఆ వ్యూహం ఫలిస్తే ఏ పార్టీ అధికారంలో ఉన్నా పెద్ద తేడా ఉండదు. తెర వెనుక ఉండే శాశ్వత ప్రభుత్వంగా ఆర్ఎస్ఎస్ ఉంటుంది. ఒకవేళ బిజెపి గనుక రాజకీయంగా ప్రజలలో తన పలుకుబడి కోల్పోయి 2024 ఎన్నికలలో ఓడిపోతే... అప్పుడు కూడా దేశంలోని వ్యవస్థలపై తన ఆధిపత్యాన్ని కొనసాగించే దిశగా ఆర్ఎస్ఎస్ వ్యూహం రూపొందింది. నోమ్ చామ్‌స్కీ ఈ శతాబ్దపు మేధావుల్లో, విమర్శకులలో ప్రముఖుడు. ఆయన అమెరికా గురించి మాట్లాడుతూ ''అమెరికాలో ఉన్నది కార్పొరేట్ ప్రజాస్వామ్యం'' అన్నారు. అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అది కార్పొరేట్ రంగం నిర్ణయించిన ఎజండానే విధిగా అమలు చేస్తుంది. తాజాగా జరిగిన ఎన్నికలలో అక్కడ అధికారం రిపబ్లికన్ల చేతుల్లోనుండి డెమాక్రాట్ల చేతుల్లోకి మారింది. అయితే దానివలన అమెరికన్ పాలసీలు మాత్రం ఏమీ మారలేదు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సిరియా మీద బాంబు దాడి చేయడానికి అతడి సోషల్ డెమోక్రసీ విశ్వాసాలు ఏమాత్రమూ అడ్డు రాలేదు. యూరప్‌లో ప్రజాస్వామ్యం ఇంకా నేరుగా, బాహాటంగా అణచివేయబడుతోంది అంటున్నారు చామ్‌స్కీ. ''ఎవరి చేతా ఎన్నుకోబడని ఒక త్రయం చేతుల్లోనే సమస్త నిర్ణయాధికారాలూ కేంద్రీకరించబడివున్నాయి. అవి యూరోపియన్ కమిషన్, ఐఎంఎఫ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్. ఈ మూడింటినీ ఎవరూ ఎక్కడా ఎన్నుకోనేలేదు. కాని వాళ్ళే అన్ని నిర్ణయాలనూ చేస్తాంటారు.'' అంటే దేశంలో రాజకీయ పార్టీలు ఎన్ని వున్నా, వాటి మధ్య ఎన్ని విభేదాలు, వైరాలు వున్నా ఆ తేడాలను అధిగమించి కార్పొరేట్ నమూనా పరిపాలన, కార్పొరేట్ నమూనా వృద్ధి కొనసాగుతూ వుంటాయి. ఒకసారి రాజకీయ భిన్నాభిప్రాయాలు, సైద్ధాంతిక విభేదాలు, సాంస్కృతిక భిన్నత్వం వంటి అంశాలను గనుక పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం మొదలైతే ఇక ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టం అవుతుంది. ''స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా'' ఎన్నికలు జరిగే వ్యవస్థ మనకు ఉందని ఎంత చెప్పుకున్నా ప్రయోజనం లేదు. ప్రస్తుతం భారత దేశంలో కూడా ఇటువంటి పరిస్థితే తయారౌతోంది. జర్మనీలో ఒకప్పుడు నడిచిన ఫాసిస్టు పాలన తరహాలో–అంటే ప్రతిపక్ష పార్టీలను ఉనికిలో లేకుండా చేయడం, ఎన్నికలు లేకుండా చేయడం వంటి నియంతృత్వ విధానాలను అమలు చేయడం– ఇక్కడ ఉండకపోవచ్చును. ఇక్కడ రాజ్యాంగం ఉనికిలో ఉన్నా, ప్రతిపక్షాలు ఉన్నా, ఎన్నికలు జరుగుతున్నా నియంతృత్వ పాలన దిశగా పరిణామాలు వేగంగా సాగుతున్నాయి. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్‌కు చెందిన కమల్‌నాథ్ ఉన్న కాలంలో ''రాష్ట్రంలోని సీనియర్ ఐఎఎస్ అధికారులెవరూ తమ సీనియర్ నేత, ముఖ్యమంత్రి అయిన కమల్‌నాథ్ ఆదేశాలను పాటించడం లేద''ంటూ అప్పటి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఒక సంచలన వ్యాఖ్య చేశారు. వ్యవస్థలను ఆర్ఎస్ఎస్ తన స్వాధీనం చేసుకుంటోందని అంటూ దీనినేవిధంగా ఎదిరించి పోరాడాలి? అని ప్రశ్నించారు రాహుల్. ఇటీవల దేశ రాజకీయాలలో జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే ఆర్ఎస్ఎస్ తాలూకు సామాజిక, వ్యవస్థాగత ఆధిపత్యం, బిజెపి కున్న రాజకీయ ప్రాబల్య పరిధిని కూడా దాటి ఇంకా విస్తరిస్తోందని గమనించవచ్చు. ఒకవేళ బిజెపి గనుక రాజకీయంగా ప్రజలలో తన పలుకుబడి కోల్పోయి 2024 ఎన్నికలలో ఓడిపోతే అప్పుడు కూడా దేశంలోని వ్యవస్థలపై తన ఆధిపత్యాన్ని కొనసాగించే దిశగా ఆర్ఎస్ఎస్ వ్యూహం రూపొందింది. ప్రభుత్వ అధికార యంత్రాంగం నిరంతరం కొనసాగే ప్రభుత్వ వ్యవస్థగా పరిగణించబడుతోంది. ఇందులో ప్రవేశానికి యుపిఎస్‌సి ద్వారా జరిగే ఎంపిక ప్రక్రియ ఉంది. కాని దానికి తోడు ఇప్పుడు ''ఆయా రంగాలలో ప్రత్యేక నిపుణులు'' అన్న పేరుతో కొందరిని నేరుగా నియమిస్తున్నారు. ఇటువంటి నియామకాల్లో ఎటువంటి రిజర్వేషన్ల విధానాన్నీ అనుసరించడంలేదు. ఇలా అడ్డదోవన ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నత స్థానాల్లో ప్రవేశిస్తున్న వారి నేపథ్యం, వారి సైద్ధాంతిక దృక్పథం ఏమిటి? ఇంకోవైపు ఆర్ఎస్ఎస్ ఎజండా ఒక్క బిజెపికే పరిమితం కాలేదు. మధ్యప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గోరక్షణ శాలల నిర్మాణానికి తాను కట్టుబడివున్నట్టు ప్రకటించింది. అంతే కాదు. ఆ హామీని తన ఎన్నికల మానిఫెస్టోలో చేర్చింది. ఈ మధ్య కాంగ్రెస్ కు చెందిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ (ఎన్ఎస్‌యుఐ) అయోధ్యలో రామమందిర నిర్మాణానికి నిధులు వసూలు చేసే క్యాంపెయిన్ చేపట్టింది.

హిందూమత అస్థిత్వ వాదాన్ని స్వీకరించడం మన దేశ రాజకీయాలలో ఇటీవల అందరికీ పరిపాటి అయిపోయింది. ఆ క్రమంలో మైనారిటీలకు దూరంగా, వారి కార్యకలాపాలను పట్టించుకోకుండా వ్యవహరించడం కొత్త ''వ్యవహార జ్ఞానం'' గా మారింది. 2019–20లో ఢిల్లీ లోని షహీన్‌బాగ్ లో నెలల తరబడి నిరసన కార్యక్రమాలు జరిగాయి. కాని ఆ ప్రాంతానికి వెళ్ళడానికి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిరస్కరించారు. అయితే అసెంబ్లీ ఎన్నికలు మర్నాడు జరుగుతాయనగా హనుమాన్ చాలీసా పఠించాడు.

ఇప్పటి పరిస్థితుల్లో మోడీకి బదులు కేజ్రీవాల్ ప్రధాని అయితే అందుకు ఆర్ఎస్ఎస్ కి అభ్యంతరం ఏముంటుంది? (తన వరకూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధాని కావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుంది. ప్రాచీన హిందూ రాజ్యం అనే భావన ఆర్ఎస్ఎస్ కి ఉంది. ఆ భావన ప్రకారం దేశాన్ని పాలించేవాడు హిందూ యోగి అయివుండాలి. క్షత్రియ కులంలో జన్మించి వుండాలి (ఆ కొలబద్దకు యోగి ఆదిత్యనాథ్ సరిగ్గా సరిపోతాడు). పైగా చాలా ప్రాంతీయ పార్టీలకు గాని, కాంగ్రెస్ లోని ఎక్కువ సెక్షన్లకు గాని ఆర్ఎస్ఎస్ ఆధిపత్య భావజాలంతో ఎటువంటి తగువూ లేదు. ఈ నమూనాలో రాజకీయ పార్టీల నడుమ ఉన్న విభేదాలు ఉనికిని కోల్పోతాయి. ఇక మిగిలింది ఆర్థిక విధానాలు. ప్రస్తుత రాజకీయ పార్టీలలో అత్యధిక పార్టీలు నయా ఉదారవాద నమూనాను సమర్థిస్తున్నాయి. సంక్షేమానికి ఎంత పాలు ఖర్చు చేయాలన్న అంశం మీద చిన్న చిన్న తేడాలు తప్ప పెద్దగా భేదాభిప్రాయాలు లేవు. ఇక ఈ దేశం హిందూ రాజ్యంగా ఏ విధంగా నడవాలన్న అంశం మిగిలింది. అగ్రకుల హిందువుల ఆధిపత్యానికి ఈ పార్టీలలో ఎవరికీ అభ్యంతరం లేదు. ఎటొచ్చీ ఎక్కడెక్కడ ఏయే పద్ధతుల్ని, ఆచారాలని పాటించాలన్నదే సమస్య. అంతే. ప్రస్తుత ప్రభుత్వం ఈ ఎజండాను అమలు చేయడానికి అనుగుణంగా రంగాన్ని సిద్ధం చేస్తోంది. వివిధ రాజకీయ అనుబంధాలున్న వ్యక్తులను భీమా కోరెగావ్ కేసులో నిర్బంధించింది. బహుశా ఆర్ఎస్ఎస్ ఏకరూప సిద్ధాంతాన్ని ఎదిరించి నిలిచేది ఈ వ్యక్తులేనని భావించి వుండొచ్చు. స్వతంత్ర భావాలు కలిగిన వ్యక్తులు ఆధిపత్య ధోరణులను స్వేచ్ఛగా విమర్శించి చారిత్రిక పాత్ర పోషిస్తారని ప్రముఖ చరిత్రకారిణి రొమిల్లా థాపర్ అన్నారు. అటువంటివారిని కొంతకాలం సహించినా చివరకు పాలకులు వారిని అదుపు చేయడం జరుగుతుందని తెలిపారు. బహుశా ప్రతిపక్షాలకు చెందిన ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా రాబోయే రోజుల్లో ఈ ''అదుపు''కు గురికావలసి వస్తుందేమో. ఇప్పటికే చాలామంది ప్రతిపక్ష నేతల పైన, సినీ తారలు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, పాత్రికేయుల పైన వరసపెట్టి కేసులు నమోదు చేస్తున్నారు. ఏకశిలా సదృశమైన ఈ (ఆర్ఎస్ఎస్) అవగాహనతో రూపొందిన ఆర్థిక విధానాల నమూనా కూడా ప్రస్తుత వాతావరణానికి తగినట్టుగానే ఉంది. తక్కిన అందరినీ పక్కనబెట్టి కేవలం గుత్తాధిపత్యం చలాయించే క్రోనీ క్యాపిటలిస్టులనే పాలక వర్గం పెంచి పోషిస్తుంది. ఎక్కువమంది పెట్టుబడిదారులుంటే వారందరినీ అదుపు చేయడం గాని, సంతృప్తి పరచడం గాని కష్టం కదా.

అందుకే ఒకే దేశం– ఒకే సంస్కృతి అన్న విధంగానే ఒకే దేశం– నలుగురో అయిదుగురో కార్పొరేట్లు అన్న ఆర్థిక నమూనా అమలౌతోంది. ఈ కార్పొరేట్ కుటుంబాలు హిందూ రాజ్య భావనను బలంగా సమర్థిస్తే దేశాన్ని సాంస్కృతికంగా ఏకీకృతం చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మన దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉండవచ్చుగాక. కాని సాంస్కృతికంగా ఏకరూప సంస్కృతితో మన దేశం బలంగా ఉంటుంది కదా. పైగా దీనిని మెజారిటీ ప్రజలు ప్రతిఘటించలేరు. వారు అన్నీ కోల్పోయి, అన్ని విధాలుగా బలహీనంగా ఉండి లొంగిపోయేవారే కదా. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిన సందర్భాలలోకాని, సంస్కరణల పేరుతో మొత్తం వ్యవసాయ చట్టాలనే సమూలంగా మార్చివేసినప్పుడు కాని ఆర్ఎస్ఎస్ దేశభక్తి నినాదాలతో ఆ చర్యలను వ్యతిరేకిస్తున్నట్టు వ్యవహరిస్తుంది. అయితే ఆ విధానాలను ప్రతిఘటించడానికి ఎటువంటి నికరమైన ప్రయత్నమూ ఉండదు. కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ నాటకాలన్నీ. బిజెపి చేసే తప్పులకు, తనకు ఎటువంటి సంబంధమూ లేదని చెప్పడానికే ఇదంతా.

అమెరికాలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా అక్కడ కార్పొరేట్ల ఎజండానే అమలు జరిగినట్లుగా, ఇక్కడ కూడా ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆర్ఎస్ఎస్ ఎజండాయే అమలు జరగాలని ఆ సంస్థ కోరుకుంటోంది. ఒక్కో అడుగూ ఆ దిశగా ముందుకు వేస్తోంది.

ప్రాచీన కాలంలో బ్రాహ్మణులకు నేరుగా ఏ అధికారమూ వుండకపోయినా, మొత్తం పెత్తనం అంతా వారే చెలాయించారు. ఆ విధంగానే, ఆర్ఎస్ఎస్ కేవలం ఒక సాంస్కృతిక సంస్థగానే తన అవతారాన్ని కొనసాగిస్తూ తెర వెనక నుండి తన ఎజండాని అమలు జరిపించడానికి తగిన వ్యూహాన్ని రచించింది. ఆ వ్యూహం ఫలిస్తే ఏ పార్టీ అధికారంలో ఉన్నా పెద్ద తేడా ఉండదు. తెరవెనుక ఉండే శాశ్వత ప్రభుత్వంగా ఆర్ఎస్ఎస్ ఉంటుంది. ఇక రాజ్యాంగానికి, రాజకీయ ప్రక్రియలకు, వ్యవస్థలకు, విధానాలకు ప్రత్యేకంగా ఎటువంటి ఉనికి గాని ప్రాధాన్యతగాని ఉండదు. అంతా ఒకటే సంస్థ. అదే ఆర్ఎస్ఎస్. ఒకటే బొమ్మ. అదే హిందూ రాజ్యం. దీనిని సాధించడం కోసం మోడీని అమిత్ షా ను వదులుకోవడం ఆర్ఎస్ఎస్ కు పెద్ద కష్టమేమీ కాదు. వాళ్ళకన్నా ఈ హిందూత్వ ప్రాజెక్టు చాలా పెద్దది. ఈ ప్రాజెక్టు అమలు కావాలంటే అది ఈ మోడీ, షా లను దాటి ముందుకు పోవాలి. అంతే కాదు. అది ఈ ఎన్నికల ప్రక్రియతో నిమిత్తం లేకుండా నిరాటంకంగా ముందుకు సాగిపోయేదిగా ఉండాలి.




## గన్నుకన్నా పెన్ను గొప్పది.. జగమంతటికీ జర్నలిస్టే బాధ్యుడు... సేవకుడు

మంచిర్యాల, ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి:మావోయిస్టుల చేతిలో బందీగా ఉన్న జవాన్ ను విడిపించడంలో ఏడుగురు జర్నలిస్టులు బాధ్యత తీసుకున్నారు. విడుదలైన ఆ జవాన్ ను బైక్ పై బయటికి తీసుకు వచ్చిందీ జర్నలిస్ట్ జర్నలిస్టులంటే అందరూ గౌరవిస్తారు. కష్టకాలంలో రాజకీయ నాయకులైనా,అధికారులు, వ్యాపారులు, ప్రజలు ఎవ్వరికైనా జర్నలిస్టు, మీడియానే గుర్తుకొస్తుంది. మాకు న్యాయం జరుగుతుందని జనం కూడా జర్నలిస్టుల ను కలుస్తారు. ఇప్పటికీ సమాజంలో జర్నలిస్టుల పట్ల మంచి అభిప్రాయం ఉంది. కానీ కొందరు మీడియా యాజమాన్యాలు, పాలకులు వీరికి తోడు కొందరు జర్నలిస్టులు వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు జర్నలిస్ట్ వ్యవస్థను వాడుకుని కరివేపాకులా పారేస్తున్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోకపోగా కించపరుస్తున్నారు. ఇప్పటికీ నిజాయితీగా పనిచేసేజర్నలిస్టులు చాలా మంది ఉన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పేవాళ్ళున్నారు. నీతి, నిజాయితీతో సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులున్నారు. పాలకులు, పత్రికా యాజమాన్యాలు జర్నలిస్టులను ఆదుకోవాలి ఆదరించాలి.

**–జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.**

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన నూతన పోలీస్ కమిషనర్

హన్మకొండ: వరంగల్ నగర నూతన పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి లను మర్యాద పూర్వకంగా కలిశారు. హన్మకొండలోని ఎర్రబెల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మంత్రులను కలిసి పుష్ప గుచ్చం అందచేశారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించాలని మంత్రులు సీపీ కి సూచించారు. గతంలో ఇక్కడ పని చేసిన అనుభవంతో, మంచి పేరు తెచ్చుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం:సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు

**– 43 వార్డుల్లో కాంగ్రెస్ పోటీకి సిద్ధం – పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి):రాబోయే సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే విషయంపై నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్, తాడూరి శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ వర్మ దరిపల్లి చంద్రం బొమ్మల యాదగిరి తదితరులు మాట్లాడుతూ గత మున్సిపల్ పాలక వర్గం వార్డులో జరిగిన అభివృద్ధి ప్రజలకు తెలుసని, వాటిని మరితంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి బలమని అందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని వివరించారు. త్వరలో జరగనున్న పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 43 వార్డుల్లో కాంగ్రెస్




పోటీకి సిద్ధమని స్పష్టం చేశారు. 43 వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పట్టణ కమిటీ పరిశీలించి జిల్లా అధ్యక్షుడికి అందజేస్తుందని చెప్పారు. అధిష్టానం పూర్తి నిర్ణయం ప్రకటిస్తుందని, ఎవరు కూడా నిరాశ పడవద్దని కలిసికట్టుగా అందరూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతి, నూతన పెన్షన్ లు, వార్డుల అభివృద్ధి తదితర హామీలు ఏమయ్యాయని టీఆర్ఎస్ నాయకులు వార్డులకు వస్తే ప్రజలు నిలదీయాలని చెప్పారు. పట్టణంలో రోడ్లు మాత్రమే అందంగా కనిపిస్తున్నాయని, వార్డుల్లోకి వెళితే రోడ్లు, మోరీలు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. పైన పటారం లోన లోటారం అన్న చందంగా సిద్దిపేట ఉందని ఎద్దేవా చేశారు. గత రెండేళ్లకు పైగా సాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు మందకొడిగా సాగుతున్నాయని, వార్డుల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న అధికార పార్టీ నాయకులకు అవి ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని, పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే వార్డులు అభివృద్ధి జరుగుతాయని, ఆ దిశగా కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్, జీవన్ రెడ్డి ,ముద్దం లక్ష్మి ,పద్మ, వాహీద్ ఖాన్, దాసరి రాజు, తిరుపతిరెడ్డి. కలీముద్దీన్. అతీక్. శబుద్దీన్. చంద్ మియా. తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## అనాథలకు ఆసరాగా.. గొప్ప విశేషం

బాలాపూర్, ఏప్రిల్ 09, ప్రజాపాలన ప్రతినిధి: అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం లేని అభాగ్యులను అనాథలను దగ్గరికి చేర్చి సేవ చేయడంలో గొప్ప విశేషమని తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ టి .పద్మ రావు గౌడ్ పేర్కొన్నారు.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ గ్రామంలో ఉన్నటువంటి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం లోని అభాగ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు నాదర్గుల్ నివాసులు మర్రి శశాంక్ రెడ్డి(అబకస్ సి ఓ ఓ) గారి కుమారుడు రియాన్ష్ రెడ్డి జన్మదినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అభాగ్యులకు విశేష అన్నదానం, కొత్త బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ... ఇలాంటి మతిస్థిమితం కోల్పోయిన వారిని ఒక్క దగ్గరకు చేర్చి వారికి సేవకార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమన్ని అన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరిని అభినందించారు. ఈకార్యక్రమంలో మర్రి శశంక్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, ది భాగ్య నగర్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్ సెలబ్రిటీలకు కొత్త దారి చూపించిన బన్నీ



రొటీన్ మార్గంలో నడిస్తే ఏం బాగుంటుంది. లేటైనా ఫర్లేదు.. లేటెస్ట్ గా ఉండాలన్న రూల్ ను పక్కాగా పాటిస్తుంటారు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్. ఆయన చేసే ప్రతి సినిమాకు.. అంతకు ముందు తాను చేయని ఏదో ఒక కొత్త స్టైల్ ను చూపించాలని తెగ తాపత్రయపడుతుంటారు. సినిమా ప్రమోషన్ విషయంలోనూ అదే తీరును ఆయన ప్రదర్శిస్తుంటారు. తాజాగా ఆయన టీం తీసుకున్న నిర్ణయం.. రానున్న రోజుల్లో టాలీవుడ్ సెలబ్రిటీలకు సరికొత్త దారిని చూపించిందని చెప్పాలి. అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా పుష్ప మూవీ టీం.. సరికొత్త ప్రమోషన్ ను పరిచయం చేశారు. హైదరాబాద్ మహానగరంలో సరికొత్త అట్రాక్షన్ గా మారిన మాదాపూర్ తీగల వంతెనను వేదికగా చేసుకొని ప్రచారాన్ని నిర్వహించారు. పుట్టిన రోజును పురస్కరించుకొని.. అల్లు అర్జున్ ఫోటోను.. ఆయన పేరును లేజర్ షోలో నిర్వహించారు. వాహన దారులతో పాటు.. కేబుల్ వంతె మీద ఆహ్లాద వాతావరణంలో ఎంజాయ్ చేస్తున్న వారి మనసుల్ని దోచుకునే లేజర్ షో ప్రత్యేక ఆకర్షణ అన్న విషయం తెలిసిందే. కేబుల్ వంతెన మీద పుష్ప సినిమాకు సంబంధించిన ఫోటోల్ని ప్రదర్శించారు. అంతేకాదు.. లేజర్ షోలో ఆయన పేరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాత్రి ఏడు గంటల నుంచి ఎన్నిమిదన్నర గంటల వరకు (అంటే.. గంటన్నర పాటు) ఈ లేజర్ షోలో బన్నీ పేరును.. ఫోటోల్ని ప్రదర్శించారు. ఇది పలువురిని ఆకర్షించింది. ఇందుకోసం రూ. 30వేల రుసుమును పుష్ప యూనిట్ జీహెచ్ఎంసీకి చెల్లించారు. ముందస్తు జాగ్రత్తగా రూ. 70వేలను డిపాజిట్ గా కట్టారు. ఈ కొత్త ప్రచారం రానున్న రోజుల్లో మరింత మంది ఫాలో కావటం ఖాయమన్న మాట వినిపిస్తోంది.

# బాలయ్య, బోయపాటి టీం స్పీడ్ పెంచాల్సిందేనా.?

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా తన బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న లేటెస్ట్ అండ్ హ్యాట్రిక్ చిత్రంపై ఎన్నో అంచనాలు ఉన్నాయి. అయితే ఎప్పుడో స్టార్ట్ కాబడిన ఈ చిత్రం అలా షూట్ ను జరుపుకుంటూ వస్తుంది. అయితే వచ్చే మే నెల లోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన ఈ చిత్ర యూనిట్ నుంచి అప్పటి నుంచి మరో అప్డేట్ రాలేదు. అయితే ఇప్పుడు పరిస్థితులు వేరేలా ఉన్నాయి అనుకున్నా ఇంకా టైటిల్ పై కూడా ఎలాంటి అప్డేట్ రాకపోవడం ఈ చిత్రంపై మరింత సస్పెన్స్ రేపింది. అప్పుడు శివరాత్రి సందర్భంగా టైటిల్ వస్తుంది అని బజ్ వచ్చింది. కానీ మిస్సయ్యింది ఇప్పుడు ఉగాదికి రావచ్చని మళ్ళీ బజ్ వచ్చినా ఇంకా చిత్ర యూనిట్ నుంచి మాత్రం అప్డేట్స్ పరంగా ఎలాంటి కదలిక లేదు. సో ఇప్పుడు మారుతున్న కరోనా పరిస్థితుల రీత్యా సినిమాను పోస్ట్ పోన్ చేస్తున్నారా అందుకే అప్డేట్స్ పరంగా ఎలాంటి స్పీడ్ కనబర్చట్లేదు అన్నది ఆసక్తిగా మారింది. ఇప్పటికే చిరు నటిస్తున్న "ఆచార్య" అదే నెలలో విడుదలకు సిద్ధంగా ఉండడంతో పాటలు కూడా లాంచ్ చేస్తున్నారు. మరి బాలయ్య బోయపాటి టీం స్పీడ్ పెంచాల్సిందే అని చెప్పాలి.




# పూజా హెగ్డే రెమ్యునరేషన్ వింటే కళ్ళు తిరుగుతాయ్



ఇటీవలే 'మాస్టర్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న తమిళ స్టార్ హీరో విజయ్ తన తర్వాతి చిత్రాన్ని నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా పూజా హెగ్డేను ఫైనల్ చేశారు మేకర్స్. ఈ సినిమా కోసం పూజాకు ఏకంగా 3 కోట్ల రూపాయల పారితోషకం ఇస్తున్నారట నిర్మాతలు. పూజా ప్రజెంట్ తెలుగు ఇండస్ట్రీలో అగ్ర కథానాయకిగా కొనసాగుతోంది. టాప్ హీరోలతో సినిమాలు చేస్తోంది. రామ్ చరణ్ సరసన 'ఆచార్య'లో, ప్రభాస్ జోడీగా 'రాధేశ్యామ్' చేస్తోంది. మహేష్ బాబు, త్రివిక్రమ్ సినిమాలో కూడ ఆమెనే కథానాయికగా తీసుకున్నారు. ప్రేక్షకుల్లో ఆమెకున్న ఈ ఆదరణ చూసే ఆమెకు మూడు కోట్ల పెద్ద మొత్తం చెల్లించి ఉంటారు సన్ పిక్చర్స్ నిర్మాతలు. పూజా కెరీర్లో ఇదే భారీ రెమ్యునరేషన్. తమిళంలో పూజాకు ఇది రెండవ సినిమానే. మొదటి సినిమా 'మూగమూడి' పెద్దగా సక్సెస్ కాలేదు కూడ. అయినా పూజాకు ఈ బంపర్ ఆఫర్ తగిలింది. ఇప్పుడు చేస్తున్న చిత్రాలు గనుక విజయం సాధిస్తే పూజా రెమ్యునరేష్ ఇంకాస్త పెరిగినా ఆశ్చర్య పోనక్కర్లేదు.

# వకీల్ సాబ్ : గుడ్ కాన్సెప్ట్ తో సాగే ఎమోషనల్ డ్రామా !




లాక్ డౌన్ తర్వాత టాలీవుడ్ నుండి రిలీజవుతున్న పెద్ద సినిమా 'వకీల్ సాబ్'. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'అజ్ఞాతవాసి' తర్వాత చేసిన సినిమా ఇదే. అందుకే అభిమానుల్లో ఇంత క్రేజ్, ఈ స్థాయి హైప్. ఈ చిత్రం బాలీవుడ్ 'పింక్'కు తెలుగు రీమేక్. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. కాగా పవన్ ఫ్యాన్స్ తో పాటు సాధారణ ప్రజలు కూడా భారీ అంచనాలతో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు గ్రాండ్ గా విడుదల అయింది. మరి ఈ చిత్రం, ఆడియన్స్ను ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం!

**కథ :**

జరీనా (అంజలి) పల్లవి (నివేదా థామస్) అనన్య (అనన్య) ముగ్గురూ స్నేహితులు, ముగ్గురు మిడిల్ క్లాస్ అమ్మాయిలైన వీళ్ళు హైదరాబాద్ లో జాబ్స్ చేసుకుంటూ ఉంటారు. ఐతే ఒకరోజు రాత్రి పార్టీ నుండి క్యాబ్ లో వెళ్తూ.. అనుకోకుండా వంశీ (విలన్) గ్యాంగ్ తో వాళ్ళ రిసార్ట్ కి వెళ్తారు. అయితే అక్కడ జరిగిన ఒక సంఘటన వాళ్ళ జీవితాలను మలుపు తిప్పుతుంది. వీళ్ళ పై కోర్టులో కేసు ఫైల్ అవుతుంది. . ఏ దిక్కూ లేని ఈ అమ్మాయిల పక్షాన నిలుస్తాడు వకీల్ సాబ్ సత్యదేవ్ (పవన్ కళ్యాణ్). బలహీనులకు బలాన్ని ఇచ్చే వకీల్ సాబ్ ఈ అమ్మాయిలకు ఎలా న్యాయం జరిగేలా చేశాడు ? బలమైన లాయర్ నందా (ప్రకాష్ రాజ్)ను మరియు బలవంతమైన నిందితులను ఎలా ఢీ కొన్నాడు ? అసలు పేదల వైపు నిలబడే వకీల్ సాబ్ ఎందుకు తాగుడిని అలవాటు చేసుకుని జీవితంలో ఎందుకు ఒంటరిగా మిగిలాడు ? లాంటి విషయాలు తెలియాలంటే వెండి తెరపై ఈ సినిమాని చూడాల్సిందే.

**ప్లస్ పాయింట్స్ :**

ఈ సినిమాకు ప్రధాన బలం, బలగం పవర్ స్టార్ పవన్ కల్యాణే. లాయర్ వకీల్ సాబ్ పాత్రలో పవన్ పరకాయ ప్రవేశం చేశారు. ప్రత్యేకించి కోర్టు సన్నివేశాల్లో ప్రధానమైన కొన్ని హావభావాలను, పవన్ తన ముఖ కవళికల్లో పలికించిన విధానం ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులను కూడా అబ్బుర పరుస్తోంది. అలాగే ఫ్లాష్ బ్యాక్ లో లవ్ స్టోరీలో కూడా పవన్ కొత్తగా కనిపించాడు. ఇక శృతిహాసన్ చనిపోయిన సీన్ లో అలాగే కోర్టులో ఎమోషనల్ గా సాగే కన్నీళ్ళు పెట్టే సన్నివేశంలో పవన్ నటన సినిమాకే ప్రత్యేక ఆకర్షణ. ఓవరాల్ గా అన్యాయాన్ని ఎదిరించే వకీల్ సాబ్ గా పవన్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇచ్చారు. అలాగే పవన్ చెప్పిన కొన్ని డైలాగ్స్ కూడా చాలా బాగున్నాయి. ఇక బాధిత యువతులుగా అంజలి, నివేదా థామస్, అనన్య తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు. ముఖ్యంగా నివేదా నటన చాలా బాగుంది. ఇక క్రిమినల్ లాయర్ గా ప్రకాష్ రాజ్ ఎప్పటిలాగే తన పాత్రలో చెలరేగి పోయారు. గెస్ట్ రోల్ లాంటి హీరోయిన్ పాత్రలో శృతిహాసన్ ఆకట్టుకుంది. ఆమెకు సూపర్బ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చే స్కోప్ లేకపోయినా ఉన్నంతలో బాగానే చేసింది. దర్శకుడు వేణు శ్రీరామ్ కంటెంట్ బేస్డ్ స్టోరీలో హీరోయిజమ్ పెట్టి సినిమా స్థాయిని పెంచాడు. అలాగే ట్రీట్మెంట్ విషయంలో అలాగే పవన్ ను చూపించే విధానంలో కూడా చాలా వరకు విజయం సాధించాడు. ముఖ్యంగా కోర్టులో జరిగిన కొన్ని నాటకీయ అంశాలనూ, సమాజంలో స్త్రీల పై కొన్ని సందర్భాల్లో జరుగుతున్న వాస్తవిక పరిస్థితులను వేణు చాలా ఆసక్తికరంగా చూపించాడు.

**మైనస్ పాయింట్స్ :**

స్టోరీ సెటప్ అండ్ ట్రీట్మెంట్ బాగున్నా.. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చిన లవ్ స్టోరీ సినిమా స్థాయికి తగ్గట్టు లేదు. ఇంట్రెస్టింగ్ గా సాగుతున్న సినిమాలో అంత ఎఫెక్టివ్ గా సాగని హీరో లవ్ ట్రాక్, లవ్ లో పడే సీన్స్ తో కథను డైవర్ట్ చేశారనిపించినా, అది ఎక్కువ సేపు సాగదు కాబట్టి, ప్లేకి వచ్చిన నష్టం ఏమి లేదు. కాకపోతే లవ్ స్టోరీ ఇంకా ట్రీమ్ చేసి ఉంటే బాగుండేది. పైగా కొన్ని చోట్ల అనవసరమైన సీన్స్ కూడా ఉండటం, పైగా ఆ సీన్స్ అన్ని కూడా కథను సాగదీయడంతో అవి సినిమాకి మైనస్ పాయింట్స్ గా నిలుస్తాయి. అలాగే ఇంటర్వెల్ కి గాని అసలు కథ ముందుకు కదలదు. ఇక కొన్ని కోర్టు సన్నివేశాల్లో కూడా మంచి పనితీరుని కనబర్చిన దర్శకుడు, కొన్ని సీన్స్ ను మాత్రం నెమ్మదిగా నడిపించారు. ఆ సన్నివేశాలను కూడా ఇంకా ఆసక్తికరంగా మలిచే అవకాశం ఉన్నపటికీ ఆయన మాత్రం వాట్ని సింపుల్ గా నడిపారు. ఐతే ఆ సీన్స్ ను ఫ్యాన్స్ ను దృష్టిలో పెట్టుకుని చేసినవి కాబట్టి.. అవి ఫ్యాన్స్ కు నచ్చినా.. రెగ్యులర్ ఆడియన్స్ కి నచ్చవు.

**సాంకేతిక విభాగం :**

ఈ సినిమాకు సంబంధించి సాంకేతిక విభాగం గురించి మాట్లాడుకుంటే.. థమన్ అందించిన సంగీతం ఆకట్టుకుంటుంది. అలాగే సాంగ్స్ కూడా బాగున్నాయి. ఇక సినిమాటోగ్రఫీ కూడా చాలా బాగుంది. సినిమా లోని చాలా సన్నివేశాలను కెమెరా మెన్ ఎంతో రియలిస్టిక్ గా, మంచి విజువల్స్ తో చాలా బ్యూటిఫుల్ గా చూపించారు. అయితే ఎడిటర్ సినిమాలోని సాగతీత సీన్స్ ను తగ్గించి ఉంటే.. ముఖ్యంగా లవ్ సీన్స్ లోని కొన్ని సీన్స్ ను ట్రీమ్ చేసి ఉంటే సినిమాకి బాగా ప్లస్ అయ్యేది. నిర్మాత దిల్ రాజు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని భారీగా నిర్మించారు. నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి. ఇక దర్శకుడు కూడా ఆకట్టుకున్నాడు.

**తీర్పు :**

పేదలకు న్యాయం చేయడానికే వకీల్ సాబ్ గా మారి.. న్యాయం చేయడం కోసం ఎవర్ని వదలడు అంటూ వచ్చిన ఈ చిత్రం చాలా బాగుంది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి ఫుల్ కిక్ ను ఇచ్చింది ఈ సినిమా. మెయిన్ గా సినిమాలో పవన్ ఫ్యాన్స్ ను బాగా ఆకట్టుకునే అంశాలు ఉన్నాయి. అలాగే మంచి మెసేజ్ తో పాటు ఇంట్రస్ట్ గా సాగే హీరో క్యారెక్టరైజేషన్ మరియు కొన్ని ఎమోషనల్ సీన్స్ సినిమాలో చాలా బాగున్నాయి. కాకపోతే లవ్ స్టోరీ స్లోగా సాగడం, అక్కడక్కడ కొన్ని సీన్స్ కూడా స్లోగా ఉన్నా.. ఓవరాల్ గా ఆడియన్స్ ను మాత్రం ఈ సినిమా బాగా అకట్టుకుంటుంది. పవన్ ఫ్యాన్స్ కి అయితే ఈ సినిమా మంచి అనుభూతిని ఇస్తోంది.



# సూర్య నెక్స్ట్ ను గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టున్నారే.!

కోలీవుడ్ స్టార్ అండ్ టాలెంటెడ్ హీరో సూర్య లేటెస్ట్ గా "ఆకాశం నీ హద్దురా" చిత్రంతో సాలిడ్ కంబ్యాక్ అందుకున్న సంగతి తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రైమ్ వీడియోలో డైరెక్ట్ రిలీజ్ అయ్యి భారీ హిట్ అయ్యింది. ఇక ఈ హిట్ తో మళ్ళీ ట్రాక్ లోకి వచ్చిన సూర్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు సెట్ చేసుకోగలిగాడు. మరి అలా ఇప్పుడు దిగ్గజ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ తో పాండిరాజ్ దర్శకత్వంలో ఓ ఇంట్రెస్టింగ్ సినిమా చేస్తున్నారు. అయితే ఈ సినిమా మాత్రం గట్టిగానే ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. ఆ మధ్యన సూర్యపై బయటకి వచ్చిన వర్కింగ్ స్టిల్ నే మంచి వైరల్ అయ్యింది. ఇప్పుడు సెట్స్ నుంచి ఓ పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ లో అన్నట్టుగా సూర్యపై మరో ఫోటో బయటకు వచ్చింది. కత్తి పట్టుకొని నడుస్తున్నట్టుగా సరికొత్త అవతార్ లో సూర్య అనిపిస్తున్నాడు. పంచె కట్టు ఆ హెయిర్ స్టయిల్ అంతా కాస్త మాస్ గా అనిపిస్తున్నాయి. మరి ఈ చిత్రం ఎలా ఉండనుందో చూడాలి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989